

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 1 ఫిబ్రవరి 2026

పేజీలు 14




# మీరు సైకిల్‌కు ఓటు వేసి.. రాష్ట్రాభివృద్ధికి తోడ్పడ్డారు

- ప్రజా సంక్షేమమే కూటమికి పరమావధి
- అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పమే ప్రయోగశాల
- 2026లో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు
- నివాసం నుంచి ప్రజావేదిక వరకూ ఇ-సైకిల్‌తో ర్యాలీగా వచ్చిన సీఎం
- 24 గంటల్లో 5555 ఇ-సైకిళ్ల పంపిణీతో కుప్పానికి గిన్నీస్ రికార్డు
- కుప్పంలో పేదల సేవలో కార్యక్రమం ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రెండవ రోజు కుప్పం పర్యటనలో శాంతిపురంలో నిర్వహించిన పేదలసేవలో ప్రజావేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ గత ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేసి ప్రజలు అభివృద్ధికి చోటిచ్చారని వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గం గుడిపల్లె మండలం బెగ్గిలపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బెగ్గిలపల్లెలో ముగ్గురు లబ్దిదారుల నివాసాలకు వెళ్లిన సీఎం మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్న తాయమ్మ మిగతా 8లో



## శ్రీవారిని దర్శించుకున్న నేటి దినపత్రిక సూర్య చైర్మన్ నూకారపు సూర్యప్రకాష్ రావు

**తిరుమల, మేజర్‌న్యూస్:** అఖిలాండకోటి కలియుగ దైవం శ్రీ తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నేటి దినపత్రిక సూర్య చైర్మన్ నూకారపు సూర్య ప్రకాష్ రావు తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శించుకున్నారు. ఆయన తన కుటుంబ సభ్యులు పద్మజ, కుమార్తె గ్రీష్మ, అల్లుడు చైతన్యలతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిసేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదఆశీర్వచనం అందించగా ఆలయఅధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకటేశ్వర స్వామిని దర్శిం చుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకునిగా స్వామివారి దర్శనానికి కోట్ల సంఖ్యలో భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారని ఆయన తెలిపారు.

## ఒక రోజు ముందే ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్



ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

4 లో

## ప్రజా అభ్యున్నతికి కోసం పాటు పడే గొప్ప ప్రజా సేవకులు ఏపీ సీఎం

5 లో



చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

## అభివృద్ధికి నిజమైన అర్థం మా ఎమ్మెల్యే అమరన్న



భరత్ బెజవాడ 8 లో

## హత్యాయత్నానికి పాల్పడ్డ నకిలీ విలేఖరి అరెస్టు

**నకిలీ విలేఖరితో పాటుగా మరో పదిమంది రిమాండ్‌కు తరలింపు**

**కేసు నుంచి ఒకరిని తప్పించడంతో పోలీసులపై విమర్శలు**

**తిరుపతి కరస్పాండెంట్, మేజర్‌న్యూస్:** లేని పత్రికలను అడ్డం పెట్టుకుని ఇప్పటివరకు దందాలు దౌర్జన్యాలు చేస్తూ చివరకు దిగజారి 16మంది రౌడీ మూకలను వెంటబెట్టుకుని ఇద్దరిపై హత్యాయత్నానికి ఒడిగట్టిన నకిలీ విలేఖరి వల్లిపి విద్యాసాగర్‌ను మరో పదిమందిని శనివారం దొరవారి సత్రం పోలీసులు కోర్టుకు హాజరు పరిచారు. వీరికి సూళ్లూరుపేట కోర్టు 14 రోజులురిమాండ్ విధించింది. సీఐ సంగమేశ్వరరావు తెలిపిన కథనం మేరకు మండల పరిధిలోని వడ్డికంద్రిగ గ్రామంలో దీర్ఘకాలకంగా రెండువర్గాల మధ్య వర్గ విభేదాలు ఉన్నాయి. జనవరి 29 రాత్రి ఈరెండు వర్గాలు స్వల్ప ఘర్షణకు పాల్పడ్డారు. అనంతరం ఇరువర్గాలు దొరవారిసత్రం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. అనంతరం ఒక వర్గానికి చెందిన వలిపి రమణయ్య, హరినాథ్ అనే వ్యక్తులు నాయుడుపేటలోని తమ ఇండ్లకు మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. ఇది గమనించిన వలిపి విద్యాసాగర్ అనే వ్యక్తి తనతో పాటుగా 15మందిని వెంటబెట్టుకుని మారణాయుధాలతో బైక్‌పైవెళుతున్న వారిని వెంబడించారు. మండల పరిధిలోని వేణుబాకు రోడ్డు సమీపానికి మిగతా 2లో



## అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్, ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో ఎస్పి పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కఠిన చర్యలను చేపట్టడం జరిగింది. అడిషనల్ ఎస్పీ కులశేఖర్ పర్యవేక్షణలో ఒకవైపు ఎర్రచందనం ఆక్రమరవాణాని అరికట్టడం కోసం నిరంతరం చర్యలు చేపడుతూ మరో వైపు జాతీయ అంతర్జాతీయ స్మగ్లర్ల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటుతో పాటు, పాత కేసులలో పరారీలో వున్న స్మగ్లర్లను అరెస్ట్ చేయడం కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా.మొహమ్మద్ ముజామిల్ అను వ్యక్తి లైసెన్స్ పేరుతో ఎర్రచందనం దుంగలను చైనాకు ఎగుమతి చేస్తూ, లైసెన్స్ ముసుగులో శేషాచలఅడవులలో అక్రమంగా తరలించిన ఎర్రచందనం దుంగలను అక్రమ మిగతా 2లో



## ఘనంగా పులిచెర్ల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బి ఎన్ కండ్రిగ మేజర్‌న్యూస్:** నియోజకవర్గం కూరపాటి శంకర్ రెడ్డి వారసుడు పులిచెర్ల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతిలో వారి గృహంలో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ మీరు రాజకీయంగా ఎదగాలని నియోజకవర్గ అభివృద్ధిలో ముందు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు చిన్న తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎంపీసీ, బైపీసీ, జనరల్ కోర్సుల విద్యార్థులకు ఆదివారం నుంచి ప్రధాన ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభమవుతాయని ఆర్ఐఓ జి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రాక్టికల్స్ పరీక్షలకు 128 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పటిష్టమైన నిఘా ఉంచామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో జరిగే పరీక్షలకు 12,058 మంది విద్యార్థులు హాజరువుతారని, ఈపరీక్షలు రెండు విడతలో నిర్వహిస్తున్నామని చెప్పారు. స్పెల్-1లో 90 పరీక్షా కేంద్రాలలో ఆదివారం నుంచి ఈనెల 5వ తేదీవరకు, అలాగే స్పెల్-2లో 89 సెంటర్లలో 6వ తేదీ నుంచి 10వ తేదీవరకు ప్రయోగ పరీక్షలు జరుగుతాయని తెలియజేశారు. పరీక్షలలో ఎటువంటి అవినీతికి చోటు లేదని, విద్యార్థి ప్రతిభ ఆధారంగానే మార్కులు స్కోర్‌చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అవాస్తవాలను నమ్మకుండా విద్యార్థులు ప్రయోగ పరీక్షలలో ప్రతిభచూపి రాణించాలని చెప్పారు.




## ఎస్వీయూలో విచ్చల విడిగా నిధుల దుర్వినియోగం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో విచ్చల విడిగా నిధుల దుర్వినియోగం జరుగుతోందని, తక్షణం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని పూర్వ విద్యార్థి అడ్వకేట్ మహేష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. వర్సిటీలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని, విద్యార్థుల సోమ్మును కాజేశారని, ప్రధానంగా ఎస్వీ ఆర్ట్స్ మెన్స్ హాస్టల్ నందు జరిగిన నిధుల దుర్వినియోగంపై తాను ఆర్టీఐ ద్వారా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ హాస్టల్ రికార్డులు తనిఖీ చేయడం జరిగిం దని తెలిపారు. ఈ తనిఖీలలో వర్సిటీ అధికారులు సరైన రసీదులు లేకుండా కళాశాలకు సంబంధించిన చెక్కులను తమకు అనుకూలమైన సప్లయర్స్ కు పంపిణీ చేసినట్లు తేలిందని మండిపడ్డారు. దీంతో లక్షలల్లో నిధులు దుర్వినియోగం జరిగినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. గతంలో చదువుకున్న, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు తీవ్రనష్టం జరిగినట్లు గుర్తిం చామని, అధికారులను ఆరా తీస్తే సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని తెలియ జేశారు. తక్షణం ఈ విషయంపై విచారణ కమిటీని నియమించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో హైకోర్టును ఆశ్రయిస్తామని ఆ ప్రకటనలో హెచ్చరించారు.



## అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**తడ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి కామిరెడ్డి మురళి రెడ్డి డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ప్రపంచ దేశాల్లో తెలుగువారికి గుర్తింపు తీసుకు వచ్చిన వ్యక్తి దేశ రాజకీయాలను శాసించగల వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న వ్యక్తిని వైసీపీ నేత అంబటి రాంబాబు దూషించడం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని కామిరెడ్డి మురళి రెడ్డి డిమాండ్ చేశారు.



## హత్యాయత్నానికి పాల్పడ్డ నకిలీ విలేఖరి అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

పోయేసరికి రౌడీ మూకకు రమణయ్య హరినాధులు దొరిక ి పోయారు. దొరికిన వారిద్దరిపై 16 మంది కలిసి విచక్షణారహితంగా దాడి చేయడంతో హరినాద్ అనే వ్యక్తి స్వల్ప గాయాలతో అక్కడినుంచి తప్పించుకుని పరార్ అయిపోయాడు. అయితే వలిపి రమణయ్య మాత్రం వీరికి దొరికిపోవడంతో మారదాలతో ఆయనపై తీవ్రంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ రమణయ్య నోరు, ముక్కు, చెవిలో నుంచి విపరీతంగా రక్తస్రావం కావడంతో హుటాహుటిన నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి సిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం రమణయ్య చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.



**నకిలీ విలేఖరి సోదరుడుని కేసు నుంచి తప్పించిన పోలీసులపై విమర్శలు...** కొన్ని పత్రికలకు తోకలు తగిలించి ఒక పత్రికగా పిడిఎఫ్ ఫైల్ తయారుచేసి బ్యూరోఇన్చార్జి నేను అని చెప్పుకుంటూ పలు దందాలకు పాల్పడి నేరాలకు అలవాటు పడిన నకిలీ విలేఖరి సోదరుడు రాజకీయ ఒత్తిళ్ళతో దొరవారిసత్రం పోలీసులు కేసు నుండి తప్పించే ప్రయత్నం చేస్తున్నారు. దాడి జరిగిన రోజునే నకిలీ విలేకరి విద్యాసాగర్‌తో పాటుగా ఆయన సోదరులు కూడా అదుపులోకి తీసుకున్న పోలీసులు రెండు రోజులు పాటు స్టేషన్‌లో ఉంచి అనంతరం కోర్టుకు పెట్టే సమయానికి ఆయన పేరుని తప్పించడం పోలీసులు పని తీరుపై తీవ్ర విమర్శలు రేకెత్తుతున్నాయి. దీంతో బాధితులు శనివారం జిల్లా ఎస్పీని కలిసి తమపై దాడి చేసిన వారిని దొరవారిసత్రం పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నేరస్తులను కాపాడుతున్నారని జిల్లా ఎస్పీకి తెలియజేశామని బాధితులు తెలిపారు. ఈ విషయమై జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు అందరికి తెలియజేసి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని వారు తెలిపారు.

## అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

రవాణా చేస్తూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు కేసులలో ముద్దాయిగా ఉండి, పరారీలో ఉండగా, ముందస్తు ప్రణాళిక తో పరారిలో వున్న అశీతర్జాతీయ ఎర్రచందనము స్మగ్లర్ అయిన మొహమ్మద 60/2025 కేసు లో శనివారం తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు - నాయుడు పేట రోడ్డు నందు తనపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేయడమైనది. మొహమ్మద్ ముజామిల్ అతనికి పరిచయమున్న ఎర్రచందనము స్మగ్లర్స్ అయిన కర్నాటక రాష్ట్రము కు చెందిన సయ్యద్ అబ్దుల్ లతీఫ్ ఏ సెట్టు ఏ సేటు భాయ్, వాజీబ్ మరి కొందరి నుండి ఆంధ్రా లోని శేషాచల అటవీ ప్రాంతము నుండి అక్రమము గా తరలించిన ఎర్రచందనము దుంగలు తక్కువ ధరలకు కొని వాటిని బెంగళూరుకు చెందిన రవి ద్వారా సదరు ఎర్రచందనం దుంగలు రైతుల నుండి కొన్నట్లు గా వివిధ ప్రభుత్వ అనుమతులు తీసుకొని వాటిని చైనాకు అక్రమ రవాణా చేసి అధిక లాభాలు ఆర్జించేవారు. ఈ అక్రమ రవాణా లో మొహమ్మద్ ముజామిల్ కి సహకరిస్తున్న చైనాకు చెందిన జేఓజెఓ అను వ్యక్తి క్సిమెన్ టీఆంగౌంగఫెంగ్ ట్రేడ్ కో లిమిటెడ్ అను కంపెనీ తరపున ఇండియా లో ఎర్ర చందనము రవాణా చేసే ప్రతినిధి మైఖేల్ యొక్క పాత్ర పైన పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి తదుపరి చర్యను చేయడం జరుగుతుంది. మున్ముందు కూడా తప్పించుకొని తిరుగుతున్న ఎర్ర చందనం స్మగర్లను అరెస్ట్ చేయడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. లైసెన్సు ముసుగులో విదేశాలకు ఎర్ర చందనం అక్రమ రవాణా చేస్తూ, తప్పించుకొని తిరుగుతున్న మొహమ్మద్ ముజామీల్ అను అంతర్జాతీయ స్మగ్లర్ ను అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన అడిషనల్ యస్పీ కులశేఖర్, వారి బృందాన్ని అభినందించడం జరుగుతుంది. అదే విధంగా కోర్టు ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ ని పటిష్టం చేస్తూ, ఎప్పటికీ అప్పుడు సాక్షులను కోర్టు ముందు హాజరు పరచి, ఎర్ర చందనం అక్రమ రవాణా లో నేరస్థులుగా వున్న వారికి శిక్ష పడేలా చర్యలు చేపట్టడం జరుగుతున్నది. గత ఏడాది జనవరి నుండి ట్రైల్ జరిగిన 31 కేసులలో 27 కేసులలో శిక్ష పడి తద్వారా 87% కేసులలో ముద్దాయిలపై నేరం రుజువై కోర్టు వారు శిక్ష వేయడం జరిగింది. మొహమ్మద్ ముజామిల్ (38) తండ్రి. జమీల్ అహమ్మద్, మైసూరు టౌన్ తాలుకా జిల్లా, కర్ణాటక రాష్ట్రం.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**బిఎన్.కండ్రిగ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యాయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఉమ్మడి చిత్తూరు జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్‌లు పేర్కొన్నారు. ఒకరోజు ముందుగానే అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 8:30 గంటలకు నారాయణవనం మండల కేంద్రంలోని మిట్టవీధి, నవసంది వీధిలోని అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే, జడ్పీటీసీ సభ్యులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల క్రమం తప్పకుండా అర్హులైన లబ్ధిదారులందరికీ వృద్ధప్య, వితంతు, వికలాంగు, చేనేత, డయాలసిస్ పింఛన్లను అందిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏపీ భక్తవత్సలం, ఎంపిటిసి మోహన్, డిప్యూటీ ఎంపీడీవో డాక్టర్ వేణయ్య, ఎస్సై వై శ్రీనివాసులు, ఎంపీటీసీ మోహన్, సర్పంచ్ కేజీ శారదమ్మ, లక్ష్మణ్ రామన్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హరి, ముని బాబు, మోహన్ బాబు, బాలమురుగన్, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుమల లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి: కె.మణి నాయుడు



**బిఎన్‌కండ్రిగ, మేజర్‌న్యూస్:** తిరుమల లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి మరియు సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్ ఆదేశాల మేరకు బి.ఎన్. కండ్రిగ మండల అధ్యక్షుడు కె.మణి నాయుడు పరివేక్షణలో వి.ఎస్.పురం వద్ద వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైయస్సార్సీపి నాయకుల సమక్షంలో జరిగిన ఈ పూజలు, తిరుమల ప్రసాద పవిత్రతను కాపాడేందుకు పరిహార ఉద్దేశంతో నిర్వహించబడ్డాయి. వైయస్సార్సీపి బి ఎన్ కండ్రిగ మండల అధ్యక్షుడు కె.మణి నాయుడు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ శుద్ధీకరణ తో ప్రారంభమైన పూజల్లో, షోడశోపచారాలు, కర్పూర హారతి, స్వామివారికి ప్రత్యేక నైవేద్యం సమర్పణ జరిగాయి. తిరుమల లడ్డూ దుష్ప్రచారాలకు ప్రాయశ్చిత్తంగా ఈ పూజలు చేయబడ్డాయి. మణి నాయుడు మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదం పవిత్రమైనది, దానిపై అనవసర ఆరోపణలు మానుకోవాలి. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు మనం ఈ పరిహార పూజలు చేస్తున్నాము. భక్తుల మనోభావాలను గాయపరచే దుష్ప్రచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగ నిలబడాలి అని కె.మణి నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, జిల్లా వ్యవసాయ కార్యదర్శి జయ చంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ గురవయ్య, సుబ్రహ్మణ్యం, సంజీవయ్య, మాజీ సర్పంచ్ అమరలింగం, వెంకటేష్ ,శేఖర్,కిరణ్ యాదవ్, ఉగ్గుముడి రాజశేఖర్ రాజశేఖర్, కత్తి శివ, వెంకటేష్, దేవేంద్ర ప్రజలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## తీర్థం పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లావైద్య అధికారులు

**భైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని తీర్థం పీహెచ్‌సిని జిల్లా నుండివచ్చిన డాక్టర్ వెంకట ప్రసాద్ లేప్రసీ, టిబి ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ హనుమంతరావు జిల్లా ఇమ్యూనై జేషన్ ఆఫీసర్, డాక్టర్ అనిల్ కుమార్ డీఎస్ఒలు తనకీ చేయడం జరిగింది. డాక్టర్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం లేప్రసీ ప్రోగ్రాం 30/1/26 నుండి 13/2/26 వరకు జరుగుతున్న సందర్భంగా జాగ్రత్తగా సర్వే చేసి లేప్రసీ కేసులను కనుక్కోవాలని, అలాగే టీబీ కేసులను గుర్తించాలని సూచించారు. లాబ్, వ్యాక్సిన్, మెడీ సిన్, రికార్డును తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ పద్మావతి ఫార్మసిస్ట్ ఆయూబ్, నర్స్ రెడ్డమ్మ పాల్గొన్నారు.



## బలిజ జేపీసీ చైర్మన్ వేల్పూరితో బసవనూరు బేటి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** బలిజ (జెఏసి) రాజకీయ ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఆంధ్ర, తెలంగాణ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసులును వాకాడు ఏఎంసి డైరెక్టర్, జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్య నిర్వహణా కార్యదర్శి బసవనూరు భాస్కర్ శనివారం నాయుడుపేటలో భేటీ అయ్యారు. ఆదివారం తిరుపతి లో నిర్వహించనున్న బాస్ బలిజఆత్మీయ సమావేశా నికి వెళ్తూ నాయుడుపేట ఆర్అండ్బి అతిథి గృహంలో బస చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న భాస్కర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి, సత్కరించారు. 2024లో తడ నుండి ఇచ్చాపురం వరకు కాపులహక్కుల కోసం పాదయాత్ర చేసిన వేల్పూరి శ్రీనివాసు లును కలవడం ఆనందంగా ఉందన్న భాస్కర్ బలిజల సమస్యలు, బలిజలకు జరుగుతున్న అన్యాయాలను వేల్పురి దృష్టికి తీసుకువెళ్లి,చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



## మిషన్ శక్తి సంబల్-బేటీ బచావో కార్యక్రమం

**గూడూరు, మేజర్‌న్యూస్:** మిషన్ శక్తి- సంబల్ - బేటీ బచావో బేటీ పడావో వార్షిక ప్రణాళిక లో భాగంగా గూడూరు ప్రాజెక్టు అశోక్ నగర్ సెక్టార్ పరిధిలోని అంకమ్మగుడి అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్ర మంలో సూపర్‌వైజర్ సుజన మాట్లాడుతూ ఈ పథకం మహిళల రక్షణ, భద్రత కోసం రూపొందిం చబడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సఖి కేంద్రం, మహిళా హెల్ప్ లైన్ 181, ఆడపిల్లల సంరక్షణ, చదువును ప్రోచహించడం, సుకన్య సమృద్ధి యోజన పథకం, ప్రధాన మంత్రి మాతృత్వ వందనయోజన పథకం, బాల్య వివాహాలను అరికట్టడం, గృహహింస నిరోధక చట్టం, మొదలైన వాటిమీద తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కె రేష్మా, ఎఎన్ఎం రాధిక, అంగన్వాడీ కార్యకర్తలు ఉమ, తులసి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## శంకర గిరిజన కాలనీలో పౌర హక్కుల దినోత్సవం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరులోని శంకరన్ గిరిజన కాలనీలో తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నెంబర్‌యేసుపాక పెంచలయ్య, ఎలక్ట్రిసి టీ ఏఈ బొలిగర్ల శేషాద్రి, విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షులు గిద్దలూరు రమణయ్య, హెల్త్ సూపర్వైజర్ రవి, నాయకులు వెంపులూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## హక్కులపై అవగాహన అవసరం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కుల మత బేధాలు తగవని ప్రజలందరు సమానమేనని తహసీల్దార్ సి.హెచ్ హరిక్రిష్ణ అన్నారు. మండలంలోని భీమవరం దళిత వాడ నందు పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీ ల్దార్ మాట్లాడుతూ ప్రజలంతా సామరస్యంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. హక్కులకు కులం, మతం, బేధం, వివక్ష, అంటరాని తనం రూపుమపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, ఎంఈఓ 2 మించల శంకరయ్య,హౌసింగ్ ఏఈ ఏ.వెంకయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సాయి లక్ష్మి పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాధవరెడ్డి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని మంగళం పంచాయతీలో శనివారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల సీనియర్ టిడిపి నాయకులు మాధవరెడ్డి పంచాయతీ సచివాలయ సిబ్బందితో కలసి పాల్గొని అందరికీ పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవ, రమేష్, సోము, వెంకట రమణ, హరి పాల్గొన్నారు.



# రోటరీ ఆధ్వర్యంలో గుడ్ హెల్త్ ఫర్ గుడ్ గూడూరు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలో రోటరీ క్లబ్ వెస్ట్ క్లబ్ అద్వర్యంలో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల సౌజన్యంతో "గుడ్ హెల్త్ ఫర్ గుడ్ గూడూరు" నిర్వహించారు. వనివారం ఉదయం పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ఆర్టీసీ డిపో వరకు త్రీ కె వాక్ చేపట్టారు. ఈ వాక్‌లో కళాశాల విద్యార్థులు, అద్యాపకులు, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. క్లబ్ అద్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఉదయం నడక ద్వారా ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ప్రతి ఒక్కరూ నడవడం అలవాటు చేసుకోవాలని వారు వివరించారు. పాదయాత్ర సమయంలో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా మంచి సమాజం నిర్మించవచ్చని, ఆరోగ్యకరమైన గూడూరు పట్టణంగా అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వక్సేనా రెడ్డి, డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ, మేనేజ్మెంట్ సెక్రటరీ వై. వినయ్ కుమార్, డీన్ బి. శ్రీనివాసులు రెడ్డి మరియు డైరెక్టర్ డా. బి. దత్తాత్రేయ శర్మ,



యన్.యస్.యస్ కో ఆర్డినేటర్ యన్ కోటేశ్వర్ రావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.రాజేష్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, ఎట కొండారెడ్డి మరియు ఫిజికల్ డైరెక్టర్ రాఘవ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు శ్రీకంటి రామ్మోహన్ రావు, రాఘవ రెడ్డి, గోపాల్ రెడ్డి, గిరిబాబు, వాసుగౌడ్, సనత్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, కోట క్రిష్ణ, శేగు శ్రీనివాసులు, పాదర్తి ప్రసాద్, క్రిష్టా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

## పరీక్ష ఏదైనా ప్రతిభ ఆమె సొంతం

**వారంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక**
**గ్రూప్-1లో డీఎస్పీగా ఎంపికైన తిరుపతి వాసి**
**సివిల్ సర్వీస్ తన లక్ష్యమంటున్న చాందిని**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల టీటీడీ రిసెప్షన్-1 డిప్యూటీ ఈఓగా పనిచేస్తు బయ్యాల భాస్కర్ కుమార్తె చాందిని శుక్రవారం రాత్రి విడు దలైన గ్రూప్-1 ఫలితాలలో డీఎస్పీ కొలువు సాధించింది. తిరుపతిలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన ఆమె బీటెక్ చెన్నైలోని ఓ ప్రముఖ కళాశాలలో పూర్తి చేసిం ది. అనంతరం ఢిల్లీలోని ఓ కోచింగ్ సెంటర్లో రెండేళ్ల పాటు పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకుంది. సివిల్ సర్వీస్ టార్గెట్గా పెట్టుకున్న ఆమె గ్రూప్-1, గ్రూప్-2 వంటి పోటీ పరీక్షలకు సైతం హాజరవుతూ వచ్చారు. వారం రోజుల వ్యవధిలోనే మూడు రకాల ప్రభుత్వ ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించారు. ఇందులో ఇటీవల విడుదలైన గ్రూప్-2లో ఇంటర్మీడియట్ విద్యామండలిలో అధికారి ఉద్యోగానికి ఎంపికయ్యారు. అలాగే జుడీషియల్ డిపార్ట్మెంట్లో సైతం ఉన్నత స్థాయి ఉద్యోగానికి ఎంపికై బుధవారమే విధులలో చేరారు. ఇంతలోలే గ్రూప్-1 ఫలితాలు విడుదలై నేపథ్యంలో డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించారు. పోటీ పరీక్ష ఏదైనా తానున్నానంటూ సత్తాచాటి జిల్లా వాసులు ప్రశంసలందుకుంటోంది. తన లక్ష్యం ఐఏఎస్ సాధించడమేనని డీఎస్పీగా ఉద్యోగంలో చేరి సివిల్స్ కోసం మరింత కష్టపడతానని మొక్కవోని ఆత్మవిశ్వాసంతో చెబుతున్న చాందినికి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పాలిందే.



## పెన్షన్‌దారుల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యేకు అండగా నిలబడతాం**
**టిడిపి 32వ డివిజన్ అధ్యక్షురాలు హేమ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పెన్షన్ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ముఖ్య ధ్యేయం మని ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజక వర్గంలో చిత్తూరు డైనమిక్ శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ నడుస్తూ పెన్షన్ లబ్ధిదారులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెన్షన్లను అందిస్తున్నారని 32వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి పేర్కొ న్నారు. శనివారం శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు 32 వ డివిజన్ నందు పెన్షన్‌దారులకు సచివాలయ సిబ్బంది, టిడిపి కూటమి నాయ కులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించారు. హేమావతి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో అలుపు ఎరుగని రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా అమలుపరుస్తుంటే ఆయనను ఆదర్శంగా తీసుకొని చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నియోజకవర్గంలో విస్తృతంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను చేస్తున్నారన్నారు. శాసన సభ్యులు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో చిన్న సమస్య ఎదురైన ఆ సమస్యను తమదైన రీతిలో శాసన సభ్యులు పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో వార్డ్ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, సచివాలయ సిబ్బందితో పాటు నాయకులు రవికుమార్, త్రిమూర్తి నాయుడు, కరీం, సోమశేఖర్, విజయ పాల్గొన్నారు.



## అంబటి రాంబాబుపై దాడి అమానుషం : శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు అంబటి రాంబాబుపై గుంటూరు జిల్లాలో జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తూ చిత్తూరుజిల్లా శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో శనివారం చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పత్రికా సమా వేశం నిర్వహించారు. సంఘనాయకులు మాట్లాడుతూ అంబటి రాంబాబుపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై, రాజకీయ స్వేచ్ఛపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ప్రజా సమస్య లపై ప్రశ్నించే నాయకులపై దాడులు జరగడం అత్యంత దురదృష్ట కరమని, ఇలాంటి ఘటనలను ప్రభుత్వం కఠినంగా నియంత్రిం చాలని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘ అధికార ప్రతినిధి మధుసూదనరావు మాట్లాడుతూ అంబటి రాంబాబు కాపు సామాజిక వర్గానికి చెందిన ఒక మహా నాయకుడని, ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే వ్యక్తిపై దాడి జరగడం యావత్ కాపు సమాజానికే అవమానమన్నారు. ఈ దాడికి బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిత్తూరు రూరల్ మండల వైకాపా అధ్యక్షులు జయపాల్ మాట్లాడుతూ అంబటి రాంబాబుపై జరిగిన దాడిని ఖండించకుండా మౌనం వహించడం అన్యాయమన్నారు. ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఉండి కూడా ఈదాడిపై స్పందించకపోవడం విచార కరమన్నారు. గతంలో ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకున్న సందర్భాలను గుర్తు చేస్తూ, ఇప్పుడు కాపు నాయకుడిపై జరిగిన దాడిని ఖండించక పోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. సంఘఉపాధ్యక్షులు ఏం.వి రమణ మాట్లాడుతూ రాజకీయ విభేదాలు హింసకుదారి తీయడం రాష్ట్రానికి మంచిది కాదని, ప్రజాస్వామ్యంలో ఇలాంటిదాడులకు చోటు ఉండకూడదన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నారగళ్ళు సర్పంచ్ మోహన్, కాజూరు సుబ్బ, గుడిపాల యువ కాపు నాయకుడు గిరీష్ బాబులు అంబటి రాంబాబుకు సంఘీభావం ప్రకటిస్తూ, ఆయనకు సంపూర్ణ భద్రత కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# పరిశ్రమల అభివృద్ధిపై పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశం

**శాంతిపురం, మేజర్ న్యూస్:** కుప్పంలో కొత్త పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు, నిర్మాణ దశలో ఉన్న పరిశ్రమల పురోగతి పై పారిశ్రామిక వేత్తల నుంచి తెలుసుకున్న సీఎం 21 పరిశ్రమలు కుప్పంలో ఏర్పాటు కాబోతున్నాయి. రూ. 7,684 కోట్ల పెట్టుబడులతో 35, 545 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయి. పరోక్షంగా 44,584 ఉద్యోగాలు వస్తాయి కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమలకు అనుకూలమైన ఎకోసిస్టంను తయారు చేశాం ఆటోపైలట్ గా అభివృద్ధి జరగాలన్నదే నా ఆకాంక్ష తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలు కుప్పం ప్రాంతానికి అతి దగ్గరగా ఉన్నాయి భవిష్యత్తులో ఈ ప్రాంతానికి నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నాం శ్రీశైలం నుంచి నీటి సరఫరా జరిగేలా హంద్రీనీవా కాలువలు ఉన్నాయి ప్రతీ ఇంటిపైనా , ప్రతీ పొలంలోనూ సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేశాం రాష్ట్రంలో సౌర, పవన్ విద్యుత్, పంప్డ్ స్టోరేజ్ లాంటి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున చేపట్టాం దేశంలోనే మొదటి సారి గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి చర్యలు చేపట్టాం అతి తక్కువ వ్యయంతోనే విద్యుత్ ఉత్పాదన చేసేలా కార్యాచరణ చేస్తున్నాంలి డ్రోన్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీలతో పాటు మెడ్ టెక్ పార్కులో వైద్య పరికరాలను తయారు చేస్తున్నాం విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. రిలయన్స్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది అమెరికా లో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయబోతున్నాం త్వరలోనే క్వాంటం కంప్యూటర్ అమరావతి నుంచి పనిచేయటం ప్రారంభిస్తుంది అలాగే క్వాంట్ కంప్యూటర్ పరికరాలను కూడా త్వరలోనే తయారు చేయాలని ఆలోచన చేస్తున్నాం కుప్పంలో మంచి రోడ్డు నెట్వర్క్ ఉంది. కృష్ణగిరి పలమనేరు, చెన్నై బెంగుళూరు హైవేలు ఉన్నాయిలి కొత్తగా బెంగుళూరు నుంచి చెన్నై కేజీఎఫ్ మీదుగా మరో రహదారి వస్తుందిలి రైలు కనెక్టివిటి కూడా బెంగుళూరు నుంచి కుప్పానికి ఉందిలి చిత్తూరు–కుప్పం మధ్య కొత్త రైలు లైన్ మార్గం కూడా వేసేలా ఆలోచన లు చేస్తున్నాంలి కృష్ణపట్నం– రామాయపట్నం పోర్టులను లింకు చేస్తాం. త్వరలోనే కుప్పంలో ఎయిర్ పోర్టును కూడా నిర్మిస్తాం పెట్టుబడులకు బెస్ట్ డెస్టినేషన్ గా కుప్పం మారుతుంది. నిర్దేశిత గడువు లోగా పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.




# ఒక రోజు ముందే ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్

**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయంతో ఆదివారం 1వ తేదీ వస్తే.. ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించడం ద్వారా లబ్ధిదారుల ముఖంలో సంతోషం కనిపిస్తోందని, లబ్ధిదారులు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం చిత్తూరు నగర పాలక పరిధిలో 40వ వార్డు తోటపాళ్యంలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్ సొమ్ములు అందించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. మంచానికే పరిమితమైన పలువురు లబ్దిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.15,000 పింఛన్ తోనే తాము జీవిస్తున్నామని వారు సంతోషం వ్యక్తం చేశారు. స్థానికంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4వేలు అందిస్తోందని, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షురాలు దామా లీలావతి, క్లస్టర్ ఇన్చార్జులు మురుగ, భువనేశ్వరి, వరదరాజులు, తెదేపా నాయకులు గణేష్, శ్రీమన్నారాయణ, నరేష్, నళిని, పచ్చయప్ప, ఈశ్వర్, చందు, లీలావతి, బూత్, డివిజన్, యూనిట్ ఇన్చార్జులు, కమిటీల సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సామాజిక పింఛన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు దక్కుతుంది : డా. అంకయ్య

**నాయుడుపేట ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సామాజిక పింఛన్లు అందించడం ద్వారా వారిని ఆదుకోవడం, పింఛన్లు పెంపుతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాలను చూస్తున్న ఏకైక సీఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని కురుగొండ టీడీపీ ఇన్చార్జి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్య అన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలోని ఎస్టీ కాలనీలో సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. అంకయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే డా.నెలవల విజయ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెందోటి నారాయణ రెడ్డి, రాధా కృష్ణారెడ్డి, కిష్టయ్య, మణి, గ్రామ మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే సార్.. మా ఇంటికి వస్తారా

# ఎమ్మెల్యే మనస్సును కదిలించిన బాలిక మాటలు

**– బాలిక తల్లికి గంటలో పోర్టబుల్ ఆక్సిజన్ యంత్రం**
**– గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** లబ్ధిదారులకు పింఛను పంపిణీ కోసం వెళ్లిన ఎమ్మెల్యేను ఓ బాలిక మాటలు కదిలించాయి. నీకు ఏం కావాలి తల్లి అని అడిగిన ఎమ్మెల్యేతో.. ఆ బాలిక బాధతో.. నీళ్లు నిండిన కళ్ళతో.. మా ఇంటికి వస్తారా, మా అమ్మతో మాట్లాడండి. మా అమ్మకు లంగ్స్ ప్రాబ్లం సార్ అని ఆర్తితో అడిగింది. బాలిక మాటలకు చలించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. పద తల్లి మీ ఇంటికి అంటూ నడుచుకుంటూ వెళ్లారు. ఆ బాలిక తన తల్లిని చూపించి. లంగ్స్ ప్రాబ్లం వల్ల నిత్యం ఆక్సిజన్ తో ఉండాలని.. తమకు అవ్వకు వచ్చే పింఛను సొమ్ములే జీవనాధారం అని తమ బాధను వెల్లడించింది. స్పందించిన ఎమ్మెల్యే బాలిక తల్లి కోటేశ్వరితో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. గడిచిన ఐదేళ్లుగా ఆక్సిజన్ సిలిండర్ ఆధారంగా ఉన్నామని, ఇందుకు బాడిగ చెల్లించలేకపోతున్నామని, తమకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. బాలిక తల్లి బాధను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే సత్వరం సంధించి ఒక గంటలోనే పోర్టబుల్ ఆక్సిజన్ యంత్రాన్ని బాలిక తల్లి కోటేశ్వరికి అందించారు. చిన్న వయసులోనే కుటుంబ బాధను అర్థం చేసుకొని సమయస్ఫూర్తితో వ్యవహరించిన బాలికకు అక్కడికక్కడే సైకిల్ ను బహుమతిగా అందించారు. బాలిక విద్యాభ్యాసానికి తగిన సాయం చేస్తానని, కుటుంబానికి అండగా ఉంటానన్నారు. తమ బాధను చెప్పిన గంటలోనే తమ కష్టాన్ని తీర్చి.. ఆక్సిజన్ యంత్రాన్ని అందించిన ఎమ్మెల్యే కి ఆ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది. ఇంతకీ ఆ బాలిక పేరు ఏంటనే కదా.మీరు ఆలోచిస్తున్నారు.. పేరు లక్షిక, వన్నియర్ బ్లాక్ మున్సిపల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది.




# ఒకరోజు ముందే అవ్వ, తాతలకు పెన్షన్లు

**– శాప్ చైర్మన్ రవి నాయుడు**

**తిరుపతి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో అవ్వ, తాతల ముఖాల్లో ఆనందం చూడాలన్న లక్ష్యంతో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. శనివారం నగరంలోని 36 42 డివిజన్లో పరిధిలోని అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రవి నాయుడు అందజేశారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చడం జరిగిందని, రాబోయే రోజులలో తిరుపతిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. ఒకటవ తేదీ ఇవ్వాల్సిన పెన్షన్ను ఒకరోజు ముందుగానే ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్వీఎం శ్రీధర్, 36 42 డివిజన్ అధ్యక్షులు కాకర్ల రూపేష్, ఆవుల శంకర్ యాదవ్, సుబ్బు యాదవ్ ఆముదాల వెంకటేష్ ఆవుల శ్రీనివాసులు మమత వెంకటేష్ పాల్గొన్నారు.



# ప్రజా వేదిక ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించిన సీఎం చంద్రబాబు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గ పర్యటనలలో భాగంగా శనివారం మండల పరిధిలోని తులసినాయనపల్లి ప్రజావేదిక ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్ లను ఆయన పరిశీలించారు. టెక్నాలజీ వినియోగంతో వాతావరణం అంచనాలు, రియల్ టైమ్ డేటా ఎనలిటిక్స్ వంటి అంశాలను పరిశీలించారు. ఏఐ టెక్నాలజీతో వైద్య సేవలు అందించేలా ఎక్విప్మెంట్ రూపొందించిన స్టాల్ ను ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. ఈ ఏడాది మార్చిలో సంజీవని ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. డ్వాక్రా మహిళల ద్వారా పశుపోషణ చేపట్టి సాధికారత సాధించేలా కార్యక్రమం చేపడుతున్న స్టాల్ ను సందర్శించి ఆధార్ మాదిరిగా పశువుల కోసం రూపొందించిన గోధార్ ప్రాజెక్టు ప్రగతి ఎంత వరకు వచ్చిందని తెలుసుకున్న సీఎం చంద్రబాబు. పాడి రైతులకు తక్కువ ధరలో దాణా వచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచన. పాడి రైతులతో సీఎం ముఖాముఖి పుట్టిన దూడలను తాము వెంటనే అమ్మేస్తున్నామని సీఎంకు చెప్పిన పాడి రైతులు పుట్టిన దూడలను వెంటనే అమ్మేసుకోకుండా ప్రత్యామ్నాయ విధానాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారు. దాణాకు ఇబ్బంది లేకుండా గడ్డి పండించేలా చూడాలని సీఎం సూచించారు. ఇప్పుడు నీటికి ఇబ్బంది లేదు కాబట్టి... గడ్డి పెంపకం మీద దృష్టి పెడతామని చెప్పిన పాడి రైతులు.




# పులికాట్ ఫిషింగ్ వివాదంపై అధికారులు శాంతి చర్చలు

**– ఆంధ్ర, తమిళనాడు అధికారుల సమక్షంలో మత్స్యకారులతో కీలక సమావేశం**



**తడ, మేజర్ న్యూస్:** పులికాట్ తీరప్రాంతంలో ఇటీవల చెలరేగిన మత్స్యకారుల ఫిషింగ్ వివాదం నేపథ్యంలో గుమ్మిడిపూండి తహసీల్దార్ కార్యాలయంలో శనివారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పొన్నేరి సబ్ కలెక్టర్ రవికుమార్, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు, గుమ్మిడిపూండి డీఎస్పీ జయశ్రీ, సూళ్లూరుపేట డీఎఫ్ఓ హారిక, సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, ఆరంబాకం సీఐ కార్తీక్‌తో పాటు అటవీ శాఖ, మత్స్య శాఖ అధికారులు హాజరయ్యారు. పులికాట్ తీరప్రాంతానికి చెందిన మత్స్యకార పెద్దలు సమావేశంలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. చేపల వేట హక్కులు, సరిహద్దు ప్రాంతాల్లో వేట, పరస్పర వివాదాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అధికారులు శాంతి భద్రతలను కాపాడుతూ చట్టపరమైన మార్గాల్లోనే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పరస్పర అవగాహనతో మత్స్యకారులు సహకరించాలని, భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు మళ్లీ తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తీరప్రాంతంలో శాంతి వాతావరణం నెలకొల్పడం కోసం అన్ని వర్గాలు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నాం అని శాంతిపురం మండలం తులసి నాయన పల్లి వద్ద శనివారం ప్రజా వేదికలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 2730 కోట్ల మేర ప్రతీ నెల పెన్షన్లు పంపిణీ జరుగుతోంది. తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు పెన్షన్లు నిమిత్తం ఖర్చు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి.



ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్ ను ఉద్యోగాలు, విద్య రంగంలో అమలు చేశాను. అని అన్నారు. 33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయి. భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. ఇది శుభ పరిణామం. ఈ ఏడాది వర్షం పడకపోయినా కుప్పం జలకళను సంతరించుకుంది హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులు కృష్ణా జలాలతో నిండి ఉన్నాయి. త్వరలోనే అన్ని చెరువుల్లోనూ నీళ్లు నింపేలా కార్యాచరణ చేపట్టాం. వర్షపు నీటితో భూగర్భజలాలు పెంచేలా చేద్దాం. అనంతపురం ఒకప్పుడు ఎడారిగా ఉంది. ఇప్పుడు అక్కడ నీటి సంరక్షణ అద్భుతంగా చేపడుతున్నారు. హంద్రీ-నీవాతో అనంతకు నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ-నీవా, గాలేరు-నగరి సహా రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టీకల్చర్ సాగు ఉంది. దీనిని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి. ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారు. దుర్మార్గం చేసింది చాలక నా పాలనే బెటర్ అంటూ మాట్లాడుతున్నారు. గెలాక్సీ గ్రానైటుతో సర్వే రాళ్లు వేశారు. దానిపై బొమ్మలు వేసుకున్నారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారు. ఇంత ఘోరమైన చట్టం చేసి నాదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారు. 22ఏ పేరుతో వివాదాలు సృష్టించారు. ఆ వివాదాలు పరిష్కరించే బాధ్యతను ఆయన పెట్టుకున్న గుమాస్తాకు అప్పగించారు. గత ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని రద్దు చేశాం. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నాం. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. పేదలకు అండగా ఉండేలా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మణిరత్నం పీ కే ఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కడ పిడి వికాస్ మరమ్మత్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.








## ప్రజా అభ్యున్నతికి కోసం పాటు పడే గొప్ప ప్రజా సేవకులు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

- జనం మెచ్చిన నేత, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన రాజకీయ వేత్త
- ముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చిన ప్రజాప్రతినిధి తెలుగు ముద్దుబిడ్డ చంద్రబాబు
- భావితరాలకు ఆదర్శనీయులు, అభివృద్ధికి మారు పేరు
- చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను
- చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా అభ్యున్నతికి కోసం పాటు పడే గొప్ప ప్రజా సేవకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు.ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబు లాంటి నిత్య శ్రామికులు మరొకరు లేరుని కుండబద్దలు కొట్టారాయన,మూడు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మొదటి రోజు హెలిప్యాడ్ వద్ద సాదర స్వాగతం పలికిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., రెండో రోజు కుప్పంలో నిర్వహించిన పేదల సేవలో ప్రజా వేదిక సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో కలసి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్నారని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపి, జనం మెచ్చిన నేతగా,..ప్రజలు హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు. అలాగే సమకాలీన రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన రాజకీయ వేత్తగా ఎదిగారని,ముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చిన ప్రజాప్రతినిధిగా.., తెలుగు ముద్దుబిడ్డగా.., చంద్రబాబు ఖ్యాతి గడించారని అభినందించారు.భావితరాలకు ఆదర్శప్రాయంగా.., అభివృద్ధికి చిరునామాగా చంద్రబాబు కీర్తి ప్రతిష్టలు ఆర్జించి, నవ సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని



చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రశంసించారు.చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఆయన నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కుప్పం ప్రగతిలో తాను భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, అదే సమయంలో చిత్తూరు పార్లమెంటు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తనను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చెప్పారు.

## కుప్పం ప్రాంతంలో నెట్ జీరో లక్ష్యంతో 5,555 ఈ-సైకిళ్లను పంపిణీ చేయడం ఎంతో గర్వకారణం

**-రాష్ట్రానికి ఆదర్శంగా పైలెట్ ప్రాజెక్టు**

శాంతిపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ స్థాయికి చేరుకోవడం చారిత్రాత్మక ఘట్టం, ఆ కార్యక్రమంలో నేను సైతం పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. నెట్ జీరో లక్ష్యాన్ని ప్రజలందరికీ వివరించేలా ముఖ్యమంత్రి శాంతిపురం మండలం శివపురంలోని ఆయన స్వగృహం నుండి తుమిసి ప్రజా వేదిక వరకు సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేస్తూ రావడం నాయకత్వానికి నిదర్శనం. ఎన్నో కష్టాలు, ప్రణాళికల ఫలితంగా ఈ ఘనత చిత్తూరు జిల్లాకు, ముఖ్యంగా కుప్పం ప్రాంతానికి దక్కడం మనందరికీ గర్వకారణం. ఇలాంటి రికార్డులు రాష్ట్రానికి రావాలంటే దూరదృష్టి కలిగిన నాయకుడు, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వమే కారణమని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.

## అంబటి నోరు అదుపులో పెట్టుకో

**- సీఎం చంద్రబాబుపై చేసిన వాక్యాలను ఖండించిన తెలుగు యువత**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అసభ్య పదజాల వాక్యాలు మాట్లాడుతున్న మాజీ మంత్రి అంబటి నోరు అదుపులో పెట్టుకోవాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ హెచ్చరించారు. సీఎంపై విమర్శలు చేసిన నేపథ్యంలో అంబటి రాంబాబు అధికారం కోల్పోయిన తర్వాత మతిభ్రమించి ముఖ్యమంత్రిపై అనుచిత వాక్యాలను ఆయన ఖండించారు. వెంటనే



పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాంబాబు చేసిన వాక్యాలు మరోసారి వైసీపీ బూతులు పార్టీ అని నిరూపించుకుందన్నారు. నోరు అదుపులో పెట్టుకోకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అంబటి వాక్యాలపై వైయస్ జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రిగా పనిచేసే 65 ఏళ్లు వయసు వచ్చిన ఇటువంటి అసభ్య వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు. సీఎం చంద్రబాబుపై నోరు పారేసుకున్న అంబటి రాంబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో తెలుగు యువత తరపున తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.



## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అరణి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** నగరంలోని ఒకటి, రెండు, నలభై ఏడు డివిజన్లలో తొంభై లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ప్రారంభించారు. రెండవ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డి నగర్ లో ముప్పయ్ ఒక్క లక్షతో నిర్మించిన సిసి రోడ్డు ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. అలాగే ఒకటవ డివిజన్ పరిధిలోని తిమ్మినాయుడుపాలెం బృందావన్ అపార్ట్ మెంట్ నుంచి అమరాస్ అపార్టమెంట్ వరకు ముప్పయ్ మూడున్నర లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కాగా నలభై ఏడవ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ లో ఇరవై ఐదున్నర లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. నగర పరిధిలో ఎక్కడా మట్టి రోడ్డులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నగరంలో అరవై కోట్లతో రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కల్వర్టులు నిర్మించినట్లు ఆయన చెప్పారు. మరో ఇరవై కోట్ల పనులకు టెండర్లు పిలిచినట్లు ఆయన తెలిపారు. నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ ఈ శ్యాంసుందర్, ఈఈ లు గోమతి,డిఈలు రమణ, లలిత, కార్పోరేటర్లు అన్నా అనిత, అనీల్, రాధాకృష్ణా రెడ్డి, ఆదం సుధాకర్ రెడ్డి, రాజారెడ్డి, రామా యాదవ్, చల్లా, బాబ్జి, భరత్ , నాని, శెట్టిపల్లిబాల,పెంచలయ్య, భీరం విజయ్ కుమార్, నరేష్ రెడ్డి, గంగమ్మగుడి ఆలయ పాలకమండలి సభ్యులు మధులత, పురుషోత్తం, సుజిత్ , శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## శని త్రయోదశి నాడు గోవిందుని నామ స్మరణలో తరించిన శ్రీ కోనేటిరాయుడి భక్తులు



**గంగవరం మేజర్‌న్యూస్:** మండలంలోని కీలపట్ల గ్రామం లో వెలసిన శ్రీ కోనేటి రాయుని దేవస్థానం ఇక్కడ ఎంతో ప్రత్యేకం ఎంతో ప్రసిద్ధి. ఈ ఆలయాన్ని చిన్న తిరుపతి గా పిలుస్తారు.ఇక్కడి మూలవిరాట్టు రూపురేఖలు, కొలువైన తీరు పూర్తిగా తిరుమల వేంకటేశ్వరుడిని పోలి ఉంటాయి, అందుకే దీనిని చిన్న తిరుపతి అని పిలుస్తారు. ఈ రోజు వెంకటేశ్వరుని కి ఎంతో ప్రీతి రోజు శనివారం కావడం, అందులోను శని త్రయోదశి కావడంతో తిరుపతి తిరుమల దేవస్థానం నియమాల ప్రకారం ఉదయం 6:00 గంటలకు మూలవిరాట్ కి అభిషేకం తో పాటు అన్ని సేవలను శ్రీవారికి కల్పించి ప్రత్యేక అలంకారం చేసి తండోపతండాలుగా వచ్చిన భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. దీంతో అభిషేకం తిలకించి స్వామివారిని దర్శించుకున్న భక్తులు గోవింద నామాలతో హోరెత్తించారు.

## ఎర్రగుంటలో పెన్షన్ల పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎర్రగుంటపల్లిలో సరోజమ్మకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను జీడీ నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్ సూచనల మేరకు జిల్లా పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కోనేరు చంగల్రాయిరెడ్డి పంపిణీ చేశారు. ఎర్రగుంటపల్లిలో రాఘవరెడ్డి పెన్షన్ తీసుకుంటూ అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభుత్వం తరఫున చనిపోయిన రాఘవరెడ్డి భార్య సరోజమ్మకు వెంటనే పెన్షన్ మంజూరు చేపించాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు యోగి, పచ్చికాపలం తెలుగుదేశం పార్టీ నాయకుడు భాస్కర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది చరణ్ పాల్గొన్నారు.



## నగరి రిలయన్స్ స్మార్ట్ బజార్‌లో చోరీ



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ స్మార్ట్ బజార్‌లో శుక్రవారం రాత్రి దొంగతనం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి సుమారు 1.40 గంటల సమయంలో స్కూటీపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఘటనకు పాల్పడినట్లు సమాచారం. వారు స్టోర్ ఫస్ట్ ఫ్లోర్‌లోని గ్లాస్ ఫ్రేమ్‌ను పగలగొట్టి లోపలికి చొచ్చుకుపోయి, షట్టర్ తాళాలను ధ్వంసం చేశారు. ముందుభాగంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను కూడా పగలగొట్టి అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. ఘటన విషయం తెలిసిన వెంటనే రిలయన్స్ స్మార్ట్ బజార్ సంస్థ నిర్వాహకులు నగరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం ఎలా జరిగింది అనే అంశంపై దర్యాప్తు ప్రారంభించారు. స్టోర్‌లో ఏ వస్తువులు ఎంత మేరకు నష్టం జరిగిందన్న వివరాలు దర్యాప్తు పూర్తయ్యాక వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. నగరి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అదేవిధంగా తమ బైక్ లను కూడా జాగర్తగా చూసుకోవాలని, రాత్రి పూట ఇంటి బయటి వుందిలేటప్పుడు బైక్ కు ఎక్స్ట్రా తాళాలు ఉపయోగించాలని కోరారు, ఎందుకంటే నగరిలో బైక్ దొంగతనాలు ఎక్కువుగా జరుతున్నాయి.

## అన్నూరు లో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోనే అన్నూరు గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే తామస్ సూచనల మేరకు శనివారం ఎమ్మెల్యే అన్న, మండల టిడిపి కార్యదర్శి వి. రాజా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు కు ఒక్కరోజు ముందే పెన్షన్ ఇవ్వడంపై సంతోషం వ్యక్తపరిచారు. ఈయన వెంట గ్రామ కమిటీ అధ్యక్షులు శేషాద్రి, సచివాల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా కార్వేటి నగరంలో క్లస్టర్ ఇంచార్జ్ రాజేందర్ రెడ్డి, టిడిపి నాయకులు దస్తగిరి, నియాజ్, పెద్ద హరిజనవాడలో టిడిపి నాయకులు మురళి, సోము, కార్వేటి నగరంలో జగన్నాథం తదితరులు పెన్షన్ను పంపిణీ చేశారు.



## ఎస్వీ చిల్డ్రన్స్ హై స్కూల్ వార్షికోత్సవం





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** భవానినగర్ లోని శ్రీవెంకటేశ్వర చిల్డ్రన్స్ హై స్కూల్ న్యూ జెన్ క్యాంపస్ వార్షికోత్సవ వేడుకలును "స్పెక్ట్రం" పేరుతో మహతి ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైస్కూల్ చైర్మన్ కేఎస్ వాసు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం ప్రతిభ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని, విద్యార్థులు ధైర్యంగా తాము ఎంచుకున్న లక్ష్యాలో చేరుకునేందుకు ఒత్తిడికి కురికాకుండా కష్టపడి చదివితే విజయం మీకు సోపానం అవుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల వార్షిక నివేదికను ఆయన ప్రవేశపెట్టారు. పిపి- 2 విద్యార్థులకు కన్వొకేషన్ డిప్లొమా ప్రదానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి, నృత్య సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. అలాగే నారి శక్తి, ఆపరేషన్ సిందూర్, గణేష్ వైబ్స్, వీర హనుమాన్, దేశభక్తి జ్వాల (పేట్రియాటిక్ ఫర్వర్) వంటి స్పెక్ట్రం-థీమ్ కార్యక్రమాలు ప్రేక్షకుల నుండి విశేష ప్రశంసలు అందాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.సప్న లత, ప్రైమరీ, ప్రీ-ప్రైమరీ, హై స్కూల్ ఇన్‌చార్జిలు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.ముని ప్రసాద్ బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు "మహా బలిజ ఆత్మీయ సమావేశం"... అందరూ తరలిరండి

### -బత్తిన మధుబాబు పిలుపు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** "బలిజ అభ్యుదయ సేవా సమితి" (బాస్) ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు (ఫిబ్రవరి 1,ఆదివారం) తిరుచానూరు సమీపంలోని అర్బన్ హట్ (శిల్పారామం) నందు"మహా బలిజ ఆత్మీయ సమావేశం"ఘనంగా నిర్వహించనున్నట్లు బలిజ అభ్యుదయ సేవా సమితి యూత్ విభాగం ప్రతినిధి బత్తిన మధుబాబు తెలిపారు.ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు కార్యక్రమానికి చెందిన ఆహ్వాన పత్రికను యువత నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.అనంతరం మధుబాబు మాట్లాడుతూ..సరిగ్గా 24 ఏళ్ల క్రితం ఎస్ఎల్వి.నారాయణ, పిఎన్. రామచంద్ర, మునిరత్నం, సుధా బ్రహ్మ ఆధ్వర్యంలో "బాస్" ఏర్పడిందని,అనంతరం కంచి ప్రకాష్, సి.సుబ్బరాయుడు ఎం.సురేష్, ఊకా విజయ్ కుమార్,బి.రాజేంద్రనాయుడు అధ్యక్షతన "బాస్"తన కార్యకలాపాలను నిర్వహిస్తోందన్నారు.బాస్ ద్వారా ప్రతి ఏడాది పేద విద్యార్థులకు స్కాలర్షిప్లను అందించడం,కొందరు పేద విద్యార్థులను దత్తత తీసుకుని వారికి చదువుకయ్యే ఖర్చు తామే చూడటం, వసతి గృహాల్లోని పేద విద్యార్థులకు అవసరమైన సమకూర్చడం,వివాహ పరిచయ వేదికలు నిర్వహించడం తదితర వాటిని క్రమం తప్పకుండా ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి జిల్లాలో రాజకీయంగా శాసించగలిగిన శక్తి బలిజ కులస్తులకు ఉందని అన్నారు.నేటి ఆత్మీయ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా 6వేల నుంచి 8వేల మంది వరకు బలిజలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. బాస్ యొక్క ప్రధాన లక్ష్యం యువతను అన్ని రంగాలలో ప్రోత్సహించడమే అన్నారు. అత్యంత ఘనంగా జరిగే ఈ ఆత్మీయ సమావేశానికి జిల్లాలోని బలిజ కులస్తులందరూ తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. హిమవంతు,కిరణ్, రాకేష్,సాయి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 34 డివిజన్‌లో పెన్షన్ల పంపిణీ

**తిరుపతి, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 34 డివిజన్ భవాని నగర్ లో శనివారం క్లస్టర్ ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్యలు ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒకరోజు ముందే పంపిణీ చేసి అర్హులైన వారి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యమని చెప్పారు. ఈ పెన్షన్ల పంపిణీలో వార్డు యూనిట్ ఇన్చార్జి సురేష్ కుమార్ అధ్యక్షులు భూపతి ప్రధాన కార్యదర్శి ప్రకాష్ బూత్ కన్వీనర్లు సత్తి మధు, యశ్వంత్,యుగంధర్ వార్డు టిడిపి నాయకులు ప్రసాద్, ప్రభాకర్, గణేష్, కొండమ్మ, స్వప్న పాల్గొన్నారు.



## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించి కొనసాగించడానికి మండల కేంద్రంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాజన్న ఆధ్వర్యంలో శనివారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు హంగేరి ఓబులరాజు, జల్లి అమర్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాల్లో పేదలకు పట్టెడు బువ్వ పెట్టే ఉపాధి కూలీల కడుపు కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, పేదల కడుపు మంట ఈ ప్రభుత్వానికి కచ్చితంగా తగిలి మట్టి కట్టుకొని పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టం మార్పుల వల్ల గ్రామీణ పేదలు ఉపాధి కోల్పోయి పాత తరంలో వలసలను ప్రేరేపించేలా ఈ ప్రభుత్వం చేస్తుందని ఎద్దేవా చేశారు. వలసల నివారణ కోసం తెచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం దానికి భిన్నంగా మహాత్మా గాంధీని చంపిన నాథూరామ్ గాడ్సే పేరుతో స్కీమును తీసుకురావడం అంటే మహాత్మా గాంధీ పేరును కనుమరుగు చేయడమేనని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ చట్టాన్ని పాత పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఫిబ్రవరి 12వ తారీఖున చేపట్టిన దేశవ్యాప్త సమ్మెతో ఈ ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు తమ నిరసనతో గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగప్ప,ఎస్ భాస్కర్, మంగమ్మ, నటరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మిలటరీ జవాను భూమిని కబ్జా చేశారని సీఎంకు వినతి

**శాంతిపురం, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ కు చెందిన భూమిని కొందరు ఆక్రమించి వారి పేరును మార్చుకున్నారని, న్యాయం చేయాలని కోరుతూ మాజీ జవాను వినతిపత్రాన్ని సిఎం అందించారు. వివరాల మేరకు అయ్యాకన్ను భారత ఆర్మీలో 1983 లో పదవీ విరమణ పొందినారు. ఆయనకు ప్రభుత్వం 26-04-1984 లో శాంతీపురం మండలం 30 సొన్నేగానిపల్లి రెవెన్యూ సర్వే నెం.236/1లో ఎ.4.92 సెంట్లు భూమిని మిలటరీ కోటా క్రింద కేటాయించి డి-పట్టా మంజూరు చేసియున్నారు. అప్పటి నుండి సదరు భూమిని సాగుచేసేవారు. తన తండ్రి లాగే సుకుమారన్ కూడా మిలటరీలో జవానుగా విధులు నిర్వహించేవాడిని. అయ్యాకన్నన్ 24-02-2005 లో మరణించినారు. మాకు సంబంధించిన భూమిని కొందరు ఆక్రమించి వారి పేరు మార్చుకున్నారని ఈ విషయాన్ని పరిశీలించి మా భూమిని మాకు ఇప్పించాలని కోరారు.

## తుమ్మలగుంట లోఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**తిరుపతిరూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీ నందు శనివారం ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మలగుంట టిడిపి రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ద్వారా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, పెన్షన్ దారులు ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసి వారికి అండగా నిలవడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని, రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేశారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, యోగానంద రెడ్డి, మోహన్, వినయ్, చత్రపతి, విజయ్, మహేష్, కేశవులు శెట్టి, సుబ్రహ్మణ్యం, టిడిపి మాజీ ఎంపీటీసీ సరస్వతి, వెంకటేష్ నాయుడు, లక్ష్మీనారాయణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి రెండు గ్రూప్ ఉద్యోగాలకు ఎంపిక అయిన గ్రామీణ యువతీ

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం వడ్డీ కండిగ గ్రామానికి చెందిన దొరస్వామి రత్నమ్మ అనే దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కుమార్తె పేరు కృష్ణవేణి వీరు వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు కుమారులను కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు కృష్ణవేణి 2010 సంవత్సరంలో ఆరవ తరగతి చదువుతున్నప్పుడు ఇంటివద్ద ఇంటివద్ద విద్యుత్ షాక్ గురై ఒక కాలు ఒక చేయి పోగొట్టుకున్నది.. ఎడమ కాలు, ఎడమ చేయి లేకున్నా చదువుపై పట్టు వదలకుండా చదివి పదవ తరగతి స్కూల్ టాపర్ గా నిలిచింది అలాగే త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయి ఇడుపులపాయలో ఇంజనీరింగ్ విద్యాభ్యాసం చేసిన తర్వాత గ్రూప్ వన్, గ్రూప్ టూ కు కోచింగ్ తీసుకునింది మొదటిసారి గ్రూప్ వన్ 2023 లో రాశారు అప్పుడు విజయం సాధించలేకపోయారు అయినా పట్టు వదలకుండా ప్రయత్నించి 2026 సంవత్సరంలో గ్రూప్ వన్ లో విజయం సాధించి గ్రూప్ వన్ లో టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ గా ఎంపికైంది అలాగే గ్రూప్ టు లో కూడా సివిల్ సప్లై కమిషనర్ గా ఉద్యోగం సాధించాను అని కృష్ణవేణి తెలిపింది. నాకు గ్రూప్ వన్ విజయం వెనక నా తల్లిదండ్రులు అన్నదమ్ములు కృషితోనే గ్రూప్ వన్ సాధించానని ఆమె తెలియజేశారు.

## ఏపీ సూపర్ 2026కు రిఫరీలుగా పలమనేరు వాసులు ఎంపిక



పలమనేరు, మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లా ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్లో జరుగుతున్న ప్రతిష్టాత్మక "ఏపీ సూపర్ 2026" ఫుట్బాల్ టోర్నమెంట్ మ్యాచ్ అఫీషియల్స్ పలమనేరుకు చెందిన రాకేష్, ఎస్.కె. హుజీఫా ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన వీరిద్దరినీ పలమనేరు ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సి.ఎస్. నవీన్ కుమార్, ఎస్ వి సి ఆర్ జెడ్పీ పలమనేరు కోచ్, ఫిజికల్ డైరెక్టర్ జీ.వి. విక్రమ్ రాజ్ ఘనంగా అభినందించారు. వీరితో పాటు అసోసియేషన్ సభ్యులు దిలీప్ కుమార్, యువరాజ్, మన్సూర్, అల్తాఫ్, మురళి, గోపాల్, సాగర్, కిరణ్ లు కూడా రాకేష్, హుజీఫాకు తమ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. పలమనేరు ఫుట్బాల్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం మన ప్రాంతానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ఈ-సైకిల్

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ఈ-సైకిల్ ఉపయోగపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టడం జరిగిందని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెదురుకుప్పం వెలుగు సమాఖ్య కేంద్రంలో లబ్ధిదారులకు ఏపి ఎం పరశురామిరెడ్డి తో కలిసిఈ-సైకిలను పంపిణీ చేశారు. ఈ సైకిల్ ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి కోనేరు చంగల్రాయిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్, టీడీపీ నాయకులు, వెలుగు సీసీలు, సంఘమిత్రాలు పాల్గొన్నారు.



## వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం



వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: మండలంలోని దేవర గుడిపల్లి-ఆదా రెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శనివారం అభిషేక పూజలుతో పాటు పాలాభిషేకంనిర్వహించారు..స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలుతో పాటు అభిషేకం పూజలు చేశారు.భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఒక్కరోజు ముందుగానే పెన్షన్ల పండుగ

– జనసేన పార్టీ నేత జయప్రకాష్



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జనసేన పార్టీ నేత జయ ప్రకాష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణం 31 వార్డులో కూటమి నాయకులతో కలసి లబ్దిదారులకు ఇంటికే వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేసిన జనసేన నాయకులు జయప్రకాష్. ఫిబ్రవరి 1 వతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయం మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో పాటు జనసేన నాయకులు జయప్రకాష్, ఢిల్లీ బాబు, భార్గవ్, తెలుగుదేశం నాయకులు ప్రతాప్, బాబు రెడ్డి, మురళి, మునిరాజ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శని త్రయోదశి అభిషేకాలు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం త్రయోదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ శనీశ్వర స్వామికి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు, తైలాభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యములను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో బిగ్గెస్ట్ కార్నివల్

కుప్పం,మేజర్ న్యూస్: ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కుప్పంలో తొలిసారిగా అతిపెద్ద కార్నివాల్ ను ఆదివారం ఉదయం 10:00 గంటలనుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎస్పి గ్రూప్స్ అధినేత బి.ఎం దయానిధి తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కుప్పంలో నిర్వహించు కార్నివాల్ కార్యక్రమానికి నర్సరీ నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల వారితో పాటు తల్లిదండ్రులు విచ్చేయాలని కోరారు.ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించనున్న అతి పెద్ద కార్నివాల్ కు తల్లిదండ్రులు పిల్లలతో కలిసి సందర్శించి గొప్ప అనుభూతిని పొందాలన్నారు.ఈ కార్నివాల్ లో రోబోటిక్స్, మ్యాజిక్ షోతో, పిల్లలు ఆడుకోవడానికి ఎగ్జిబిషన్, తోపాటు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహించనున్నారు. పోటీల్లో గెలుపొందిన తల్లిదండ్రులకు విద్యార్థులకు బహుమతులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించు కార్నివల్ ఉచిత రిజిస్ట్రేషన్ కు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 99893 88330, 99595 66440.





## అవ్వ, తాతల ముఖాల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

– ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి నేత జేబీ శ్రీనివాస్



తిరుపతి, మేజర్‌న్యూస్ : అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు చూడటమే టిడిపి కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నగరంలోని 5, 6, 7, 8, 9 డివిజన్లలో ఉదయం 6 గంటల నుండి రెండవ క్లస్టర్ ఇంచార్జ్ జేబీ శ్రీనివాస్ పర్యటించి అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు వారి ఇళ్ళకు వెళ్లి జేబీ శ్రీనివాస్ పెన్షన్లను అందజేశారు. ఆయా డివిజన్లలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పలువురు తమ సమస్యలను జేబీ శ్రీనివాస్ దృష్టికి తేవడంతో వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీ ఇవ్వాల్సిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ఒక రోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఇప్పటికే 90% హామీలను నెరవేర్చడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రఘురాం, ఆయా డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ

– 37 వ డివిజన్ ఇంచార్జ్ షణ్ముగం



చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ ను లబ్ధిదారులకు అందజే యడం జరిగిందని చిత్తూరు బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు, 37 వ డివిజన్ ఇంచార్జ్ షణ్ముగం తెలిపారు. శనివారం నగరం లోని స్థానిక 37వ డివిజన్ లో షణ్ముగం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఉదయం ఏడు గంటల నుంచి లబ్ధిదారులకు పెన్షన్ అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే శనివారం ఉదయం 7గంటలకే చిత్తూరు 37వ డివిజన్ లో వృద్ధులకు.. వితంతువులకు.. వికలాంగులకు సచివాలయ అడ్మిన్ సిబ్బంది తో కలసి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింక్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## ఆకుతోటను మళ్లి వరించిన పట్టణ అధ్యక్ష పదవి

– ఆనందంలో అభిమానులు



సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన సూళ్లూరు పేట ఏయంసి ఛైర్మెన అధ్యక్షులు ఆకుతోట రమేష్ ను మళ్లి పట్టణ అధ్యక్షుడుగా అధిష్టానం ఏక్రవంగా ఎన్ను కోవడంతో శనివారం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అవిర్భావం నుంచి కొన్ని దశాబ్దాలుగా ఎన్ని కష్టాలు వచ్చిన పార్టీని బలోపేతం చేస్తూ ఇటు పార్టీ పెద్దలతో , నాయకులతో , కార్యకర్తలతో కలిసి పార్టీని నడిపించిన నాయకుడు ఆకుతోట రమేష, ఆయన మంచితనం , అధిష్టానం గుర్తించి మళ్లి పట్టణ అధ్యక్షుడు ఎన్ను కోవడం మాకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతంలో అందరికి అందుబాటులో ఉంటూ కష్టకాలంలో కూడ కార్యకర్తలను కాపాడు కొంటూ నేను మీకు తోడుగా ఉంటానని ధైర్యం చెప్పి మమ్మలను కాపాడారని ఆలాంటి నాయకుడు రాబోవు కాలంలో మరెన్ని పదవులు అందుకోవాలని ఆయన సహచరులు రవి, సురేష్, అలీబాయ్, హరి, వెంకి, మరి కొందరు హర్షం వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్యే విజయశ్రీకి కృతజ్ఞతలు తెలిపిన ఆకుతోట రమేష్



సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షుడుగా మళ్లీ ఆకుతోట రమేష్ను, నియమిస్తూ టీడీపీ అధికారికంగా ప్రకటించడం తో ఆనందం వ్యక్తం చేసిన సూ ళ్లూరుపేట ఏయంసి ఛైర్మెన్ ఆకుతోట రమేష్ ' సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెల వల విజయశ్రీని శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై మీకు ఉన్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం అంకిత భావంతో పనిచేస్తానని పార్టీకి ఎక్కడా కూడ నష్టం వాటిల్ల కుండ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామి ఇచ్చారు. అంతే కాకుండా పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రజా సమస్యలపై దృష్టి సారించి వారికి మీ ద్వార ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

### శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో సినీ డైరెక్టర్ అనిల్ రావిపూడి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు సినీ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం నకు విచ్చేశారు. వారికి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి రాహు కేతు పూజలు, అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, సభ్యులు పగడాల మురళి, కొమ్మన బోయిన రజిని పాల్గొన్నారు.





## కార్వేటి నగరం అభివృద్ధికి సహకరించాలి

– తూడా చైర్మన్‌కు గ్రామస్తుల వినతిపత్రం



కార్వేటినగరం, మేజర్‌న్యూస్ : చారిత్రక వారసత్వానికి, ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన కార్వేటినగరాన్ని అభివృద్ధి చేయాలంటూ, కార్వేటినగరం గ్రామస్తులు శనివారం తిరుపతిలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం చైర్మన్ దుస్సాలవ కప్పి సన్మానించారు. కార్వేటినగరం చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచిన రాజా వారి కోటను సందర్శించి అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. అదేవిధంగా కార్వేటి నగరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని వివరించారు. వీటికి తూడా చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ద్రౌపతి దేవి ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, చిరంజీవి రెడ్డి, సాయి రాయల్, అమ్రేష్ రాజు, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో శని త్రయోదశ పూజలు



రామచంద్రపురం, మేజర్ న్యూస్: రాయల చెరువు పేట సమీపంలోని ఛాయాపురంలో వెలసియున్న శనీశ్వరాలయంలో శని త్రయోదశి సందర్భంగా శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి పూజలు నిర్వహించారు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ స్వామివారికి తైలాభిషేకం పంచామృతాభిషేకం నువ్వుల అభిషేకం నిర్వహించారు అనంతరం శని నివారణకు ప్రత్యేక హోమాలు నిర్వహించి నవగ్రహ శాంతి శని శాంతి పూజలు చేశారు ఆలయ ప్రాంగణంలో వెలిసిన అభయ హస్త ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ ప్రాంగణంలోనే వెలిసియున్న గోశాలలో గోపూజ నిర్వహించి భక్తులకు విశిష్టతను వివరించార అష్టమ శని అర్ధాష్టమ శని ఏలినాటి శని పూర్తి స్థాయిలో నివారణకు గోవులకు దానాలు మేతగా అందించి పరిహారం పొందాలని భక్తులకు సూచించారు.

## అక్రమ కేసులు ఎంతోకాలం నిలబడవు

– వైస్ ఎంపీపీ లావణ్య చిన్న బాబు

రామచంద్రపురం, మేజర్ న్యూస్:మాజీ ఎమ్మెల్యే శివ రెడ్డి భాస్కర్ రెడ్డి మచ్చలేని నాయకుడని వైస్ ఎంపీపీ లావణ్య చిన్నబాబు కొనియాడారు బెయిలు మంజూరైన సందర్భంగా శనివారం నెత్తకుప్పంలోని మూల స్థానం ఎల్లమ్మ ఆలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ రాజకీయ కక్షలతోనే అక్రమ మద్యం కేసులో మాజీ ఎమ్మెల్యే అని ఇరికించారని ఆరోపించారు ఆయన చేసిన సేవలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు మోహనా చారి దొరస్వామి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సూర్య దినపత్రిక చైర్మన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం శుక్రవారం తిరుమలకు విచ్చేసిన నేటి దినపత్రిక సూర్య చైర్మన్ నూకారపు సూర్య ప్రకాష్ రావు వారి కుటుంబ



సభ్యులతో తిరుమల శ్రీవారిని దర్శించుకుని అనంతరం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ పురోహితులు వేదఆశీర్వాదం చేశారు. తిరుపతి ఉమ్మడి జిల్లా బ్రాంచ్ మేనేజర్ సురేష్ బాబు, తిరుపతి జిల్లా బ్యూరో ఇంచార్జ్ పరమేశ్వర్ రాజు, తిరుపతి టౌన్ రిపోర్టర్లు, చంద్ర గౌడ్, రాజేష్, ప్రవీణ్, ఫోటోగ్రాఫర్ చైతన్య రెడ్డి చైర్మన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.



# ఈ సైకిళ్ల పంపిణీలో కూటమి ప్రభుత్వానికి గిన్నిస్ రికార్డ్: ఎమ్మెల్యే



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీకు చెందిన వారికి ఈ-సైకిళ్ళను పంపిణీ చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే భానుప్రకాష్ మాట్లాడుతూ వేలాది ఈ-సైకిళ్ళ పంపిణీలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన ఘనతలు ఆంధ్ర ప్రదేశ్ సాధించిందని తెలిపారు.

# మీరు సైకిల్‌కు ఓటు వేసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడ్డారు

(మొదటిపేజీ తరువాయి)

అనే మహిళకు వితంతు పింఛను, వెంకట రామప్ప అనే లబ్ధిదారుకు వృద్ధాప్య పింఛను అందించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామానికి వెళ్లే మార్గంలో తనను చూసేందుకు తరలి వచ్చిన మహిళలకు సీఎం చంద్రబాబు అప్యాయంగా పలకరించారు. గ్రామస్థుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.అంతకుముందు బెగ్గిలపల్లె మండలపరిషత్ పాఠశాల విద్యార్థులతో సీఎం ముచ్చటిం–ారు. అనంతరం పేదల సేవలో ప్రజా వేదిక బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. దేశంలోని ఏరాష్ట్రమూ ఇవ్వనంత సంక్షేమాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో అందిస్తున్నామని సీఎం వివరించారు. ప్రతీ నెలా రూ.2730 కోట్ల మేర పెన్షన్ల రూపంలో లబ్దిదారులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. పొరుగున తమిళనాడులో నెలకు రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు పెన్షన్లు నిమిత్తం ఖర్చు చేస్తున్నారని సీఎం అన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏపీలో పేదలకు ఏస్థాయిలో పెన్షన్ అందచేస్తున్నామనేది గుర్తించాలన్నారు. వన్‌ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యాన్ని మరింత పెంచుతామన్నారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు.






**అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పం ఓ ప్రయోగశాల...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పం నియోజకవర్గమే ఓ ప్రయోగశాల అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అక్కడ అమలు చేసి విజయవంతమైన మోడళ్లను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి విజయం సాధిస్తున్నామని తెలిపారు. కుప్పంలో పైలట్‌గా ప్రారంభించి విజయవంతమైన డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు సంజీవనిని ఈ ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని సీఎం అన్నారు. మెరుగైన వైద్యాన్ని సేలవను ప్రజల ఇంటి వద్దకే అందుబాటులోకి తెచ్చేలా ఈ సంజీవని ప్రాజెక్టు అమలు చేయాలని నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ఫోన్ల ద్వారా వైద్యుల అప్పాయింట్మెంట్లు, నాణ్యమైన వైద్యసేవలు అందేలా ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందన్నారు. కుప్పంలోని యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుం డా ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ. 7088 కోట్ల పెట్టుబడులతో 16 పరిశ్రమలు వచ్చాయని వీటి ద్వారా 34 వేల పైచిలుకు మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70వేలమందికి ఉపాధి లభించేలా చేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆదిత్య బిర్లా సంస్థతో కలిసి మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించామని తెలిపారు.

**ఐదేళ్ల పాటు పట్టి పీడించటంవల్లే రాష్ట్రానికి కష్టాలు...** విధ్వంస పాలనతో రాష్ట్ర అభివృద్ధిని వెనక్కు నెట్టారని.. వైసీపీ ఐదేళ్ల పాలన కారణంగానే కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు వచ్చాయని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. ప్రజల ఆస్తులపై ఫొటోలు వేసుకున్నారని, గెలాక్సీ గ్రానైట్‌తో సరిహద్దురాళ్లు తయారు చేయించి వాటిపై బొమ్మలు ముద్రించారన్నారు. దీనికోసం రూ.700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**పర్యావరణ పరిరక్షణ- మహిళా సాధికారిత లక్ష్యంగా ఇ-సైకిళ్ల పంపిణీ...** పర్యావరణ పరి రక్షణ-సాధికారత లక్ష్యంగా మహిళలకు ఇ-సైకిళ్లను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. 24 గంటల వ్యవధిలో 5555 సైకిళ్లను లబ్దిదారులకు పంపిణీ చేసి గిన్నీస్ వరల్డ్ రికార్డును కుప్పం నియోజకవర్గం నమోదు చేసింది. ఇ-సైకిళ్లను ఇంత పెద్దసంఖ్యలో పంపిణీ చేయటంపై ఈ రికార్డు నమోదు అయినట్టు గిన్నీస్ వరల్డ్ బుక్ అజుడికేటర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సైకిళ్ల తయారీ సంస్థ ఇ-మోటరాడ్ ప్రతినిధులకు సర్టిఫికెట్ అందించారు. కుప్పాన్ని కాలుష్య రహితంగా చేసేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా 5555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇ-సైకిళ్లకు సూపర్ సైకిల్ అని పేరు పెట్టినట్టు సీఎం వివరించారు. 60 కిలోమీటర్ల వరకూ సైకిల్ పైనే ప్రయాణించి పనులు చేసుకోవచ్చని సీఎం తెలిపారు. వీటి ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడటంతో పాటు కాలుష్యాన్ని కూడా తగ్గించేలా చూస్తున్నామని అన్నారు. ఇ-సైకిళ్ల వినియోగం ద్వారా ప్రతీ కుటుంబం రూ.1000 నుంచి 1500 వరకూ ఆదా చేసుకోవచ్చన్నారు. కడుపల్లెలోని తన నివాసం నుంచి ముఖ్యమంత్రి ఇ- సైకిల్‌పై ర్యాలీగా ప్రజా వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు ఏడు కిలోమీటర్ల మేర హుషారుగా సైకిల్ తొక్కిన ముఖ్యమంత్రి మార్గమధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

# ఎస్వీ చిల్డ్రన్స్ హై స్కూల్ వార్షికోత్సవం

## సంగీత నృత్య ప్రదర్శనతో అలరించిన విద్యార్థులు

## ఆత్మవిశ్వాసం విజయానికి సోపానం : చైర్మన్ కేస్ వాసు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** భవానినగర్‌లోని శ్రీవెంకటేశ్వర చిల్డ్రన్స్ హై స్కూల్ న్యూ జెన్ క్యాంపస్ వార్షికోత్సవ వేడుకలును "స్పెక్ట్రం" పేరుతో మహతి ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైస్కూల్ చైర్మన్ కేఎస్ వాసు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం ప్రతిభ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని, విద్యార్థులు ధైర్యంగా తాము ఎంచుకున్న లక్ష్యాలో చేరుకునేందుకు ఒత్తిడికి కురికాకుండా కష్టపడి చదివితే విజయం మీకు సోపానం అవుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల వార్షిక నివేదికను ఆయన ప్రవేశపెట్టారు. పిపి-2 విద్యార్థులకు కన్వొకేషన్ డిప్లొమా ప్రదానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి, నృత్య సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. అలాగే నారి శక్తి, ఆపరేషన్ సిందూర్, గణేష్ వైబ్స్, వీరహనుమాన్, దేశభక్తి జ్వాల (పేట్రియాటిక్ ఫర్వర్) వంటి స్పెక్ట్రం-థీమ్ కార్యక్రమాలు ప్రేక్షకుల నుండి విశేష ప్రశంసలు అందాయి. వివిధ తరగతుల విద్యార్థులు ఫ్యూజన్ డ్యాన్స్, ఫోక్‌బీట్స్, మాన్సూన్ మెలోడీస్, మయిలాట్టం, భాంగ్రా బ్లాస్ట్, హార్వెస్ట్ హార్మనీ, శివ ట్యూన్స్, మ్యూజిక్ ఆఫ్ కేరళ, నవరాత్రి--భక్తి నృత్యం (నవదుర్గ) వంటి రంగురంగుల ప్రదర్శనలతో మంత్రముగ్దులను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.సప్న లత, ప్రైమరీ, ప్రీ-ప్రైమరీ, హైస్కూల్ ఇన్‌చార్జిలు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.ముని ప్రసాద్‌బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.





# అభివృద్ధికి నిజమైన అర్థం మా ఎమ్మెల్యే అమరన్న

**గంగవరం, మేజర్‌న్యూస్:** మండలంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు బెజవాడ భరత్ మాట్లాడుతూ అభివృద్ధికి నిజమైన అర్థం మా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అని పలమనేరు నియోజకవర్గం ఈ రోజు రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి చెందుతున్నది అంటే కేవలం మా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కృషి మాత్రమే అలాగే గతవైసీపీ ప్రభుత్వంలో గంగవరం మండలం లో ఒక్క తట్టి మన్ను వేసిన పాపానికి పోలేదని ఇప్పుడు ప్రభుత్వం వచ్చి 18నెలల్లోనే మండలంలోని ప్రతి ఊరులో రోడ్లు, తాగునీటి బోర్లు వేసి నిజమైన ప్రజానాయకుడు అనిపించుకున్నాడని ఇప్పుడు రైతులా కష్టాలని గమనించి వారు పండించిన పంటలను సౌకర్యవంతమైన రోడ్డు మార్గంలో వెళ్లి అమ్ముకోవడానికి ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది అంటే అది కేవలం అమరన్న గారి చొరవతోనే సాధ్యం అయింది అని, గతం లో కూడా ఆయన మంత్రిగా పనిచేసిన 2ఏళ్లలోనే కియా లాంటి సంస్థ ఆంధ్రప్రదేశ్ కి రావడం అలానే పలమనేరు నియోజకవర్గం పరిధిలో గల నల్ల రాతి గూట్టాలను ఆటోనగర్ హబ్‌గా మార్చి ప్రజల మన్ననలను పొందారని గుర్తు చేశారు. పలమనేరు నియోజకవర్గనికి ఇలాంటి నాయకుడు ఎమ్మెల్యేగా ఉండటం ప్రజల అదృష్టం అని అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు అభివృద్ధి అంటే అమరన్న, అమరన్న అంటే అభివృద్ధి అని ఆయన తెలిపారు.





## గిరిజన విద్యార్థికి వైఎస్ఆర్ నాయకుల ఆర్థిక సహాయం

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు గిరిజన బాలుడు గత నాలుగు రోజుల ముందు బి అన్వేష్ నాయక్ అనే గిరిజన బాలుడికి యాక్సిడెంట్ జరిగినది. కోలార్ నందు ప్రైవేట్ హాస్పటల్ లో ఆపరేషన్ కొరకు దాదాపు మూడు లక్షల రూపాయలు అవుతుందని చెప్పడంతో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ప్రస్తుతం దాదాపు 60 వేల రూపాయలు ఆర్థిక సాయం వారి యొక్క కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగినది. అందులో వైఎస్ఆర్సిపి నాయకులు చెంగారెడ్డి 25 వేల రూపాయలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్, సర్పంచ్ దేవమ్మ, సర్పంచ్ శ్రీనివాసులు నాయక్, మాజీ సర్పంచ్ రామయ్య, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాబా శీను నాయక్, యూత్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ నాయక్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామి

– శ్రీకాళహస్తి వైసిపి నాయకులు నిరసన

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచన మేరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తి మండలం తొండమనాడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి, కలియుగ దైవం శ్రీ వెంటేశ్వర స్వామి కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయ్యాల సుధాకర్ రెడ్డి, కె ఎస్ సుబ్రహ్మణ్యం, శివ యాదవ్, శ్రీవారి సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, డాక్టర్ శంకర్, పసల కృష్ణయ్య, జయచంద్రారెడ్డి,యుగంధర్ రెడ్డి, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ, అంకయ్య, గణేష్, గంగిరెడ్డి, సురేష్, సుధాకర్ రెడ్డి, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు నాయుడు, నాగరాజు గౌడ్, ముని రెడ్డి, సుధాకర్, జై కృష్ణారెడ్డి, జీవికే రెడ్డి, సుధీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్ బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా ఇస్తున్న 4 వేల రూపాయలను శనివారం 8 వవార్డులో పింఛన్ దారులకు పెన్షన్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య పంపిణీ చేయడం జరిగింది.

## పార్టీ శిక్షణ కార్యక్రమంలో పార్టీ బాధ్యులు




**గూడూరు, మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ శిక్షణా కార్యక్రమాల్లో డివిజన్ నుంచి పలువురు నాయకులు పాల్గన్నారు. కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాల అధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాద్యులు పాల్గొన్నారు. ఈ శిక్షనా కార్యక్రమంలో చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్రెడ్డి ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

## అంబటి రాంబాబుకి అల్పబుద్ధి ఎక్కువ

– తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు రక్త సంబంధాన్ని కూడా లెక్క చేయకుండా, వావి వరుసలతో పనిలేకుండా, సభ్యత సంస్కారం మరచిపోయి ఎదుటి వారిపై నోరు పారేసుకోవడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న అంబటి రాంబాబుకు అల్ప బుద్ధి ఎక్కువ అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహకకార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తూ, ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అటువంటి చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అంబటి రాంబాబు ను రాజకీయంగా సంఘం నుండి బహిష్కరించాలని పౌర సమాజానికి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మళ్లీ బూతుల సంస్కృతిని వైసీపీ నేతలు తెరపైకి తీసుకొచ్చి, రాజకీయాన్ని కలుషితం చేయడం ద్వారా గొడవలు సృష్టించి హత్యా కాండకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారని, నేడు కూడా అదేవిధంగా సభ్య సమాజం తల దించు కునేలా దుర్భాషలాడుతూ బజారు మనిషిలా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అంబటి రాంబాబు కడుపుకి అన్నం తింటున్నవా గడ్డి తింటున్నావా మీ సంస్కారం ఎక్కడ పాతరేశారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, ఆయన తల్లిని ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. రాజకీయంగా విమర్శించే దమ్ము లేక, కన్నతల్లిని లాగడం మీ అనాగరికతకు పరాకాష్ట. ముఖ్యమంత్రిని పట్టుకునిల కారంతో నోటికొచ్చినట్టు దూషించడమే మీ పార్టీ సంస్కృతిగా మారిపోయిందా అని ప్రశ్నించారు. అమబటీ మీ వయసు ఎంత మీరు మాట్లాడే భాష ఏంటి అసలు మీరు ప్రజా ప్రతినిధిగా పనిచేశారంటే జనం ఆశ్చర్యపోతున్నారు. మాజీ మంత్రి హోదాలో ఉండి ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. ప్రజలు అంతా గమనిస్తున్నారు, త్వరలోనే మీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీఏలో 92 శాతం ఉత్తీర్ణత

– శ్రీకాళహస్తి స్కిమ్స్ కళాశాల విద్యార్థులు
– కరస్పాండెంట్ మిద్దెల హరి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ స్కిమ్స్ కళాశాలలో 31- 01- 2026 వ ఎంబీఏ రెండవ సెమిస్టర్ 2024-26 బ్యాచ్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా విజయోత్సవం సభ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి, డైరెక్టర్ , హెచ్ ఓ డి లు, అధ్యాపక బృందం అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ జూలై మాసంలో జరిగిన రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు 31 జనవరి 2026 విడుదల అయ్యాయి, ఇందులో స్కిమ్స్ కళాశాల విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణత సాధించి, విశ్వవిద్యాలయం స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ఇందులో మెరుం మమత – ప్రథమ స్థానం, బొడుగు రజినీ – ద్వితీయ స్థానం. జలదంకి లిఖిత – తృతీయ స్థానంలో నిలిచారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన అధ్యాపక బృందాన్ని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తాం

– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు ..

**నగరి, మేజర్ న్యూస్:** నగరి మండలంలోని బీరకుప్పం పంచాయతీలో పనిచేయు ఉపాధి హామీ కూలీలతో సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం నగరి నియోజకవర్గం కార్యదర్శి సుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామ నాయుడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిదంగా కొనసాగించాలని అనేక పోరాటాలు నిర్వహించి వామపక్షాలు , వ్యవసాయ కార్మిక సంఘాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ ల ప్రయోజనం కోసమే బిజెపి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి మార్పు చేసిందని మండిపడ్డారు. ఇంద్రంలో బిజెపి ప్రభుత్వం యధావిధిగా ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించకపోతే భవిష్యత్తులో బికేఎంయు ఆధ్వర్యంలో సాగించే పోరాటంలో సిపిఐ ప్రత్యక్షంగా పాల్గొంటుందని హెచ్చరించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శివారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు,200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు శివారెడ్డి సిపిఐ పార్టీ పట్టణ నాయకులు వేలన్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్రమణ్యం పార్టీ నాయకులు భాష ఎఐటియుసి నాయకులు రాజేంద్ర ఉపాధి హామీ పథకం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో ఏ రాష్టంలో లేని విధంగా పించన్ కార్యక్రమం చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వం

### - రాష్ట్ర వేర్హౌస్ డైరెక్టర్ ఎ.యం. రంగనాథ్

**వి.కోట మేజర్ న్యూస్:** ప్రతినెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగా జనవరి 31పంపిణీ చేశారు. వి.కోట మండలంలోని దుర్గా నగర్ లో మరియు అనంతపురం గ్రామంలో రాష్ట్ర వేర్హౌస్ డైరెక్టర్ ఏఎమ్ రంగనాథ్ పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్నారు రంగనాథ్ మాట్లాడుతూ. ఏదైనా కారణంతో జనవరి 31న పింఛను డబ్బులు అందుకోని వారు ఫిబ్రవరి 2న తీసుకోవచ్చని పేర్కొన్నారు. కాగా శనివారం ఉదయం ఏడు గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ కార్యక్రమం చేపట్టారన్నారు. అలాగే ఎవరైనా అర్హులు ఉంటే కొత్త పింఛను కూడా అప్లై చేసుకోవచ్చు అని రంగనాథ్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక భారతదేశంలో ఎక్కడ లేని విధంగా పింఛన్ కార్యక్రమం చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వం అన్నారు... ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ డిపోలో జాతీయ రహదారి భద్రతా మాసం చివరి రోజున గ్యారేజ్ లో టార్గెట్ ఆదాయం కన్నా అత్యధిక ఆదాయం తెచ్చిన డ్రైవరు ఎన్. అంకులయ్య కి కడప జోన్ ఇడి ద్వారా వచ్చిన ప్రశంసా పత్రంను డిపో మేనేజర్ ఎం రేవతి అందజేశారు, అలాగే ప్రమాద రహిత డ్రైవర్ అయిన జె అమీర్ ని కూడా అభినందించడం జరిగింది. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేసే ఐ కిలోమీటర్స్ ఫర్ లీటర్ ను తీసుకు రాగలరని తెలియజేశారు. సెప్టెంబర్ నెలకు 0 ఫెయిల్యూర్ గా శ్రీకాళహస్తి డిపో తిరుపతి జిల్లాలో ఎన్నికవ్వడం గ్యారేజీ సిబ్బంది కృషి ఫలితంగా జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు ఎం ఎఫ్ చక్రవర్తి, సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, యూనియన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## 18 తేదీ నుంచి టెక్నికల్ కోర్సులకు పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 18 నుంచి 21 వరకు టెక్నికల్ కోర్సులకు పరీక్షలు నిరుపిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో డ్రాయింగ్, హ్యాండ్లూమ్, వివింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లో లోయర్ మరియు హయ్యర్ గ్రేడ్ టెక్నికల్ కోర్సులు జరుగుతాయన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల టైం టేబుల్ అందుబాటులో ఉంచామని తెలిపారు.

## జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలలో ప్రతిభ కనబరిచిన బృందావన్ విద్యార్థులు

**- పాఠశాల ప్రిన్సిపాల్ శైలజా కుమారి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఏడవ జాతీయస్థాయి రోబోటిక్ పోటీలు శనివారం తమిళనాడు రాష్ట్రం చెన్నై నందు గల వి ఐ టి విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ పోటీలకు 51 పాఠశాల నుంచి 3,000 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. పోటీలలో చిత్తూరు నగరం సంతపేట నందుగల ప్రముఖ పాఠశాల అయిన బృందావన్ ఇంగ్లీష్ మీడియం సెకండరీ స్కూల్ విద్యార్థులు 48 మంది పాల్గొనడం జరిగినది. వారిలో 31 మంది విద్యార్థులు బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ కుమారి ఓ ప్రకటనలో తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థులు విద్యతోపాటు క్రీడా పోటీలలో రాణించడం అభినందనీయం అన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ అభినందించారు.




## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం పాత వీరాపురం, ఇసుకతగేలి, అశీజిమేడు, అమందూరు, మేర్లపాక, ఏర్పేడు గ్రామములలో పెన్షన్ లు కార్యక్రమంలో ఏర్పేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, యూనిట్ కేశినేని సుబ్రహ్మణ్యం, ఏర్పేడు పిఏసిఎస్ ఛైర్మన్ మహేష్ రెడ్డి, పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ క్రిష్ణవేణి, అమందూర్ సర్పంచ్ గుణాయాదవ్, బిసి సెల్ ఉపా ధ్యక్షులు రాచటి సుబ్రహ్మణ్యం, రమణ, ,హంస, మునిరామిరెడ్డి, మునిరంగారెడ్డి, దొరస్వామి, రవి, రెడ్డప్ప, రాజారెడ్డి, ధర్మారెడ్డి, వై మనోహర్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఇప్పించడం జరిగింది.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చిచ్చిలి పురుషోత్తం రెడ్డి



**రొంపిచెర్ల- మేజర్ న్యూస్:** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చిచ్చిలి పురుషోత్తం రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకు గుర్తింపుగా పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరి ఆదేశాల మేరకు పార్టీ నియమ నిబంధనలకు లోబడి, వైఎస్సార్‌సీపీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేసినందుకే తనకు ఈ గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో మరింత అంకితభావంతో పనిచేస్తానని అన్నారు.

# అలిపిరి వద్ద వైసిపి పాపాలకు ప్రక్షాళన..

**- భూమన, అంబటి తీరుపై డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ నిప్పులు**

**- తిరుపతిలో అంబటి, భూమన తీరుపట్ల నిరసన**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల లడ్డు ప్రసాదం అపవిత్రతకు కారణమైన వైకాపా నాయకులు, వెంటనే శ్రీవేంకటేశ్వర స్వామికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ ఆధ్వర్యంలో అలిపిరి గరుడ విగ్రహం వద్ద శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి శ్రీ వారి చిత్రపటం ముందు “గోవిందా... గోవిందా...” అంటూ నామస్మరణ చేస్తూ వైకాపా పాపాలను కడిగివేయాలని ప్రార్థించారు. అనంతరం డిప్యూటీ మేయర్ ఆర్ సీ మునికృష్ణ మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి ఇక మీ నాటకాలు సాగవు కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీనివాసుని పవిత్ర ప్రసాదంలో కల్తీకి పాల్పడి, ఇంకా బాధ్యతారహితంగా మాట్లాడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తన హయాంలో జరిగిన అవకతవకలపై వెంటనే కొండపైకి వెళ్లి స్వామివారికి, కోట్లాది మంది భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. విచారణ జరుగుతున్న వేళ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. కల్తీ నెయ్యి వెనుక ఉన్న కమీషన్ల గుట్టు ఏంటి? కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీలకు ఏ ప్రాతిపదికన కాంట్రాక్టులు కట్టబెట్టారో వైకాపా నాయకులు సమాధానం చెప్పాలి. కేవలం కమీషన్ల కోసం భక్తుల మనోభావాలను తాకట్టు పెట్టిన మాట వాస్తవం కాదా? టీటీడీ నిబంధనలను తుంగలో తొక్కి, లడ్డూ నాణ్యతను గాలికొదిలేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు. సిట్ పేరుతో అబద్ధపు ప్రచారాలు సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందంటూ వైకాపా నాయకులు చేస్తున్న ప్రచారం పచ్చి అబద్ధం. ఇది వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. తప్పు చేసిన గజదొంగలంతా రేపో మాపో బోనులో నిలబడటం ఖాయం. హిందువులంటే మీకు ఉన్న చులకన భావం వల్లే ఇలాంటి ఘోరాలకు పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఆర్సీ శ్రీనివాసులు, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ జయరాం రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగం శెట్టి సుబ్బ రామయ్య, కార్పొరేటర్ అన్నా అనిత, సుబ్బు, జగ్గా లక్ష్మీ శ్రీను వెంకట్ రెడ్డి ప్రసాద్, మధు, మధుసూదన్ యాదవ్ సుధా శీను యాదవ్, గంజి సుధాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెవిరెడ్డికి బ్రహ్మరథం.. స్వాగతం పలికిన కార్యకర్తలు, ప్రజలు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మద్యం అక్రమ కేసులో అరెస్టు అనంతరం 226 రోజుల తర్వాత చంద్రగిరి నియోజకవర్గంలో అడుగుపెట్టిన చెవిరెడ్డికి శనివారం దామినేడు వద్ద నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. 150 కార్లు, 250 బైక్‌లతో భారీ ర్యాలీగా చంద్రగిరిలోకి ప్రవేశించిన చెవిరెడ్డికి దామినేడు, తణపల్లి, వేదాంతపురం, రామానుజపల్లి కూడళ్లలో నేతలు గజమాలలతో సత్కరించారు. తుమ్మలగుంట గ్రామం వద్ద గ్రామస్తులు పెద్ద గుమ్మడికాయలతో దిష్టి తీసి అభిమానాన్ని చాటుకున్నారు. జాతీయ రహదారిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాలు రెపరెపలాడాయి. “బాస్ ఈజ్ బ్యాక్” అంటూ చెవిరెడ్డి చిత్రంతో ఉన్న ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెవిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి... జై జగన్... జైజై జగన్ అంటూ యువత నినాదాలతో హోరెత్తించారు. మహిళలు కర్పూర హారతులతో సాదర స్వాగతం పలికారు. తణపల్లి సర్కిల్ వద్ద భూమన కరుణాకర్ రెడ్డి చెవిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన రాజకీయ గురువు భూమన కాళ్లకు నమస్కరించిన చెవిరెడ్డిని భూమన ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ఆయన పోరాట పటిమను అభినందించారు. చెవిరెడ్డికి జేజేలు పలుకుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి తనయుడు మోహిత్ రెడ్డి తండ్రి వెన్నంటి నిలిచి అందరికీ దండం పెడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## పేదలకు వస్త్ర, అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు ఆధ్వర్యంలో పేదలకు వస్త్ర, అన్నదానం చేశారు. ముందుగా గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. అలాగే గాంధీ భవన్ ఆవరణలో ఆయన పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసావాదంతో దేశ స్వాతంత్ర్యం కోసం నిరంతరం శ్రమించి స్వాతంత్ర్యాన్ని సాధించి మహాత్మా గాంధీ జాతిపితగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్ట్ ప్రతి ఏటా గాంధీ వర్ధంతి జయంతి రోజుల పేదలకు తమ వంతు సేవలు చేస్తూ చేయూతనిస్తున్నా మని, ఇవే కాక ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో సమాజ హితం కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం గాంధీ అందించిన సేవలను, కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్ట్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రసన్నకుమార్ రెడ్డి, కార్పొరేటర్లు ఆదిలక్ష్మి, శైలజ, సీకే.రేవతి, కల్పన, రిటైర్డ్ ఇంజనీర్ భక్తవత్సలం, పార్థసారథి, బిజెపి నాయకులు కిరణ్, ట్రస్ట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కల్తీ జరిగింది లడ్డూలో కాదు.. మీ ప్రభుత్వంలో..

**- వెంకటేశ్వర స్వామితో రాజకీయాలు తగదు**

**- కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన వైసిపి శ్రేణులు**

**కార్వేటినగరం, మేజర్ న్యూస్ :** గంగాధర నెల్లూరు నియోజకవర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కృపా లక్ష్మి ఆదేశాల మేరకు కార్వేటి నగరం మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వం చేస్తున్న నెయ్యిపై దుష్ప్రచారాలు ఆపాలని, అలా కాలిపక్షంలో ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి మీకు ఉన్న ఎన్నికల్లో తగు శిక్ష విధించడం జరుగుతుందని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తూ, మోకాళ్లపై నిల్చోని గోవింద నామస్మరణతో వైయస్సార్ జిందాబాద్, జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా 6 మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఓటమి ప్రభుత్వానికి చమర గీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నా, అది మరచి నానా రాద్ధాంతాలు చేయడం సిగ్గుచేటన్నారు.





## జపాన్ సైన్స్ ప్రోగ్రాంకు ఎస్వీయూ బృందం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జపాన్ టోయామాలోని సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ ఆధ్వర్యంలో వచ్చేనెల 24 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే సాకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కు ఎస్వీయూ బృందం హాజరుకానుంది. ఈ మేరకు ఎంపికైన బృందానికి వీసీ నర్సింగరావు ప్రయాణ టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ జపాన్లో జరిగే సాకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కు వర్సిటీ నుంచి ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ హేమలత రుద్రమదేవితో పాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం మూడవ ఏడాది చదువుతున్న విద్యార్థి బాలాజీ ప్రసాద్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం మూడవ ఏడాది చదువుతున్న విద్యార్థి సంజయ్ యాదవ్ తో కూడిన బృందం హాజరుకానున్నారని తెలిపారు. విద్యా, పరిశోధన, అధునాతన సైన్స్, టెక్నాలజీపై అవగాహనతో పాటు ప్రయోగశాల సందర్శనలు, నిపుణుల ఉపన్యాసాలు, సైన్స్ అండ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ రంగాలలో సహకారం ప్రధాన లక్ష్యంతో ఈ ప్రోగ్రాం జరగనుందని చెప్పారు. ఎంపికైన బృందాన్ని రెక్టార్ అప్పారావు, అధ్యాపకులు అభినందించారు.

## కుప్పంలో సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డ్

**'స్వర్ణ కుప్పం' దిశగా చారిత్రాత్మక అడుగు.**

**కుప్పం, మేజర్ న్యూస్:** పర్యావరణ హితమైన అభివృద్ధిలో కుప్పం నియోజకవర్గం సరికొత్త చరిత్ర సృష్టించింది. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో కేవలం 24 గంటల్లో 5000కు పైగా ఈ–సైకిళ్లను పంపిణీ చేసి,ఒక్క రోజులోనే 5000కు పైగా ఈ–సైకిళ్లను పంపిణీగా గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పింది.
ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. స్వయంగా ముఖ్యమంత్రి గారే తన నివాసం నుండి తుమ్మిసి గ్రామంలోని ప్రజా వేదిక వేదిక వరకు ఈ–సైకిల్ తొక్కుతూ వెళ్లి, ఈ–మొబిలిటీ ( ఇ – మొబిలిటీ) ప్రాధాన్యతను చాటిచెప్పారు.

**ఈ–సైకిళ్ల పంపిణీతో చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డ్:**
కుప్పంలో ఈ–సైకిళ్ల పంపిణీతో చిత్తూరు జిల్లా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. 24 గంటల్లో 5,555 ఈ–సైకిళ్లను సబ్సిడీపై అందించారు. శాంతిపురం మండలం కడపల్లిలో తన నివాసం నుంచి సి.ఎం చంద్రబాబు తులసినాయనపల్లి ప్రజా వేదిక వరకు ఈ–సైకిల్ పై వచ్చారు. వేదిక పై గిన్నిస్ బుక్ ప్రతినిధుల నుంచి సి.ఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ శ్రీకాంత్, కలెక్టర్ సుమిత్ కుమార్, పిడి వికాస్ మర్మత్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సైకిళ్ల వల్ల పెట్రోల్ మరియు రవాణా ఖర్చులు తగ్గి, ప్రతి కుటుంబానికి నెలకు రూ.1,000 కంటే ఎక్కువ ఆదా అవుతోంది. లబ్ధిదారులలో దాదాపు 20% మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి విద్యాసంస్థలకు వెళ్లడం సులభతరం కావడమే




కాకుండా, సమయం మరియు ఖర్చు ఆదా అవుతున్నాయి. ఈ–సైకిళ్ల వల్ల శారీరక శ్రమ తగ్గి, మహిళల ఉత్పాదకత పెరిగింది. ఇది వారి ఆర్థిక మరియు సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తోంది. పెట్రోల్ స్కూటర్ ద్వారా వచ్చే ప్రతి కిలోమీటరుకు 68 గ్రాముల సి ఓ టి2 ఉద్గారాలను, ఈ–సైకిల్ ద్వారా కేవలం 15 గ్రాములకు తగ్గించారు (దాదాపు 75% తగ్గింపు). ఇప్పటికే కుప్పంలో 3 టన్నుల సిఓ టి2 ఉద్గారాలను నివారించగలిగారు. ప్రతి 1,000 ఈ–సైకిళ్లు ఏడాదికి సుమారు 37 టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తాయి. స్వచ్ఛ కుప్పం ఈ కార్యక్రమం ద్వారా కుప్పం నియోజకవర్గాన్ని 'నెట్ జీరో' నియోజకవర్గంగా మార్చడమే కాకుండా, 'స్వర్ణ కుప్పం' 'స్వచ్ఛ కుప్పం' లక్ష్యాలను సాధించడమే ప్రధాన ఉద్దేశ్యం. "ఈ రోజు కుప్పం కేవలం ప్రపంచ రికార్డును మాత్రమే సాధించలేదు, క్లీన్ మొబిలిటీ మరియు మహిళా సాధికారతలో ప్రపంచానికే ఒక రోల్ మోడల్‌గా నిలిచింది. పర్యావరణ హితమైన ప్రజా సేవలకు ఇది ఒక నిదర్శనం."అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

## విద్య రంగా అభివృద్ధికి ఎనలేని సేవలు

### - క్రమశిక్షణకు గురుస్వామి రెడ్డి ఆదర్శం : డీఈఓ కేవియన్ కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :**
విద్య రంగా అభివృద్ధికి గురుస్వామి రెడ్డి ఎనలేని సేవ చేశారని, క్రమశిక్షణకు నిబద్ధతకు ఆయన ఆదర్శమని డీఈఓ కెవిఎన్ కుమార్ ప్రసంసించారు. అసిస్టెంట్ కమిషనర్ గా సుదీర్ఘకాలం సేవలందించిన పగడాల గురుస్వామి రెడ్డి పదవి విరమణ అభినందన సభ చిగురువాడలోని ఢిల్లీ పబ్లిక్ హై స్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎం కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా, విశ్వం విద్యా సంస్థల చైర్మన్, ఏపీ ప్రైవేట్ అన్–ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ స్కూల్స్ అసోసియేషన్ రాయలసీమ జోన్ అధ్యక్షుడు డా.ఎన్.విశ్వనాథ రెడ్డి, డిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డా.తమ్మినేని వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన గురుస్వామి రెడ్డిని పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ తరువాత ఆయన సమాజానికి తన సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. అప్పుస్మా నాయకులు రవీంద్ర రెడ్డి, రామకృష్ణ రెడ్డి, గిరికుమార్ రెడ్డి, గురుస్వామి రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**–గ్రూప్ రాజకీయాలే కొంపముంచుతున్నాయా…!**

సెంట్రల్ వర్సిటీగా గుర్తింపు పొందిన జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అసలు ఏమి జరుగుతోంది. వరుస వివాదాలతో సతమవుతున్న వర్సిటీలో అధ్యాపకుల గ్రూప్ రాజకీయాలే కారణమా..? లేక అధికారులు పాలనపై పట్టు సాధించలేకపోతున్నారా అనే అనుమానం కలిగిస్తుంది. అధికారులు తీసుకుంటున నిర్ణయాలు కొందరు బోధనేతర సిబ్బందికి నచ్చకపోవడంతో తెరవెనుక రాజకీయాలు నడుపుతూ వర్సిటీ అంతరంగిక విషయాలను సైతం బయట పెడుతున్నారని మరో వర్గం ఆరోపణలు చేస్తోంది. విద్యార్థులను సైతం ప్రేరేపించి వర్సిటీ అధికారులపై నిరసన గళం వినిపించేందుకు ప్రోత్సహిస్తున్నారని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుసుస్తోంది. ఏది ఏమైనా గ్రూప్ తగాదాలకు చరమగీతం పాడకుంటే వర్సిటీ పరవు పోతుందని ఉద్యోగులు, పండితులు చర్చించుకోవడం గమనార్హం. ఏది ఏమైనప్పటికీ గ్రూపు రాజకీయాలతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మరి యూనివర్సిటీలో జరుగుతున్న వివాదం సర్దుమడుగుతుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే.



## అధికారుల నిర్లక్ష్యం… పట్టు తప్పిన పాలన

**భద్రత దృష్ట్యా పలు సంస్కరణలకు వర్సిటీ అధికారులు శ్రీకారం**
**వివాదాలకు సుడిగుండంలా సంస్కృత వర్సిటీ**
**వర్సిటీ వరుసగా సంఘటనలు మరువక ముందే మరో వివాదం**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ సంస్కృత వర్సిటీ నిత్యం వివాదాలతో సతమతమవుతోంది. అధికారుల నిర్లక్ష్యంతో పాలనపై పట్టుతప్పడమే ఇందుకు నిదర్శనమని ఇటు అధ్యాపకులు, అటు విద్యార్థులు, ఉద్యోగులు వర్సిటీలో పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. ప్రధానంగా ఇటీవల వర్సిటీ వరుసగా సంచలనం రేపిన సంఘటనలు మరువక ముందే మరో వివాదం తెరపైకి వచ్చింది. హాస్టల్స్ లో ఉన్న విద్యార్థుల భద్రత దృష్ట్యా పలు సంస్కరణలకు వర్సిటీ అధికారులు శ్రీకారం చుట్టారు. వర్సిటీలోని సుమారు 5 బాలుర, బాలికల వసతి గృహాలలో మార్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గత రెండు రోజుల నుంచి బాలుర వసతి గృహాలను మార్చి బాలికలకు కేటాయించడం, ప్రస్తుతం బాలికలు నివసిస్తున్న వసతి గృహాలను బాలురకు కేటాయించేందుకు చర్యలు చేపట్టారు. వసతి గృహాలలో వాష్ రూమ్లను సైతం తొలగించేశారు. అయితే ఈ విషయంలో విద్యార్థులు అధికారుల తీరును నిరసిస్తూ వర్సిటీలో పెద్ద ఎత్తున దర్నాకు దిగారు. దీంతో ఏటూ పాలుపోని అధికారులు విద్యార్థులకు నచ్చచెప్పి ఏవరి వసతి గృహాలను వారికే కేటాయిస్తామంటూ హామీ ఇవ్వడంతో విద్యార్థులు దిగివచ్చి నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు.

## విద్యార్థుల మాక్ అసెంబ్లీలో- అదరగొట్టిన చిచ్చరపిడుగులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం విద్యార్థులచే మాక్ అసెంబ్లీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8వ మరియు 9వ తరగతి విద్యార్థులు శాసన సభ్యులుగా పాత్రలు పోషిస్తూ సభను నిర్వహించారు. ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక నిర్వహించడంతో పాటు డ్రగ్స్ రహిత సమాజ బిల్లు, ప్లాస్టిక్ రహిత సమాజం బిల్లు, పిల్లల మొబైల్ వినియోగం నియంత్రణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులపై చర్చలు జరిగాయి. అనంతరం ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వ సమాధానాలు ఇచ్చారు. ఈ సభలో 8వ తరగతి విద్యార్థిని వై. కారుణ్య ముఖ్యమంత్రిగా, 9వ తరగతి విద్యార్థి ఎం. సాయి ప్రకాష్ ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని ఇతర తరగతుల విద్యార్థులందరూ వీక్షించి శాసనసభ నిర్వహణపై అవగాహన పొందారు. ఈ మాక్ అసెంబ్లీ నిర్వహణను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాసులు గీత పర్యవేక్షించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బి. చెంగల్ రాజు మాట్లాడుతూ, విద్యార్థులు శాసనసభ కార్యకలాపాలపై అవగాహన పెంచుకొని, భవిష్యత్తులో ఆసక్తి ఉన్నవారు రాజకీయాలను వృత్తిగా ఎంచుకొని దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం ఈ విధమైన మాక్ అసెంబ్లీలు నిర్వహించి, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించాలని అభిప్రాయపడ్డారు.
చిచ్చరపిడుగుల్లా ప్రశ్నోత్తరాలను సంధించిన విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించడం విద్యార్థుల్లో సామాజిక,రాజకీయ కోణం అలవర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తపరిచారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హణకు సాహసించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపా రు. బాగా అసెంబ్లీ లో సభా సమావేశాలు నిర్వహణలో పాల్గొన్న విద్యార్థులు చచ్చరపిడుగుల ప్రశ్నోత్తరాలు సంధించారు.






# ఆర్థిక అసమానతలు తగ్గేలా కూటమి ప్రభుత్వ విధానాలు

**పేదలు ఎదగాలి... పారిశ్రామికవేత్తలు కావాలి**
**ఎంఎస్ఎంఈలు స్థాపించే డ్వాక్రా మహిళలకు బ్యాంకర్ల సహకారం అవసరం**
**వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు సమావేశం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు.. వారిని అన్ని విధాలా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వ విధానాలు ఉంటాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం వివిధ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖీ అయ్యారు. పీ4 పథకంలోని బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ప్రతినిధులతో సీఎం సమావేశం నిర్వహించారు. అలాగే వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ పథకంలోని లబ్ధిదారులతో సంభాషించారు. అలాగే ప్రజా వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. టెక్నాలజీ వినియోగంతో వాతావరణం అంచనాలు, రియల్ టైమ్ డేటా ఎనలిటిక్స్ వంటి అంశాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. వైద్య సేవలను ప్రజల్లోకి మరింత అందించడం.. స్క్రీనింగ్ టెస్టులకు సంబంధించిన స్టాల్స్ సందర్శించారు. ఈ ఏడాదిలో సంజీవని ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. డ్వాక్రా మహిళల ద్వారా పశుపోషణ చేపట్టి సాధికారత సాధించేలా కార్యక్రమం చేపడుతున్న స్టాల్ సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడ పలువురు పాడి రైతులతో సంభాషించారు. ఆధార్ మాదిరిగా పశువుల కోసం రూపొందించిన గోధార్ ప్రాజెక్టు ప్రగతి ఎంత వరకు వచ్చిందని సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. పాడి రైతులకు తక్కువ ధరలో దాణా లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పుట్టిన దూడలను తాము వెంటనే అమ్మేస్తామని సీఎంకు పాడి రైతులు చెప్పారు. పుట్టిన దూడలను వెంటనే అమ్మేసుకోకుండా ప్రత్యామ్నాయ విధానాలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. దాణాకు ఇబ్బంది లేకుండా గడ్డి పండించాలని సీఎం పాడి రైతులకు సూచించారు. ఇప్పుడు కుప్పంలో నీటికి ఇబ్బంది లేదు కాబట్టి... గడ్డి పెంపకం మీద దృష్టి పెడతామని పాడి రైతులు చెప్పారు.

**బంగారు మిత్రలతో బంగారు కుటుంబాలకు అవగాహన**

కుప్పం నియోజకవర్గంలోని పీ4 పథకంలో భాగంగా ఎంపికైన బంగారు కుటుంబాలు-మార్గదర్శులతో సీఎం సమావేశమయ్యారు. కుప్పంలోని మూడు మండలాలను దత్తత తీసుకున్న మెఘా ఇంజనీరింగ్, అదానీ ఫౌండేషన్, టీవీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. రామకుప్పం మండలంలో ప్రస్తుతానికి 100 కుటుంబాలకు జీవనోపాధి చూపించామని మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి వారికి మెఘా ఇంజనీరింగ్ సంస్థలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. బంగారు కుటుంబాలకు ఆదాయం పెంచేలా చర్యలు చేపడుతున్నామని ఎంఈఐఎల్ ప్రతినిధి వెల్లడించారు. ప్రతి వంద కుటుంబాలకు ఓ బంగారు మిత్రను నియమించుకున్నామని వారి ద్వారా బంగారు కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్నామని మెఘాఇంజనీరింగ్ ప్రతినిధి వివరించారు. ప్రస్తుతానికి 30 కుటుంబాలను గుర్తించి వారికి చేయూత ఇచ్చామని టీవీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి తెలిపారు. 500-700 కుటుంబాలను క్లస్టర్‌గా మార్చి పర్యవేక్షణ చేపడితే మార్పు కనిపిస్తుంది. సమాజంలో అసమానతలను తగ్గించే ఉద్దేశ్యంతో పీ4 అమలు చేస్తున్నాం. ఆదాయార్జనకు వివిధ రకాల మోడళ్లను అమలు





చేయటం ద్వారా పేదల సంపద పెంచొచ్చు. మల్టిపుల్ అప్రోచ్ విధానంలో బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను కూడా ఇంటిగ్రేట్ చేసుకోండి. త్వరలోనే యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో పేద, ధనికా తేడా లేకుండా 2.50లక్షల వరకూ ఉచితంగా వైద్య సేవలు అందేలా ప్రణాళిక చేశాం. కుప్పంలో ఏర్పాటు కాబోయే పరిశ్రమలతో 40వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు.

**దళారుల ఇబ్బందులు తప్పాయి...** మరో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూయర్ కార్యక్రమ లబ్ధిదారులతో, వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఎంఎస్ఎంఈ సంస్థలు చేస్తున్న కార్యకలాపాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఎంఎస్ఎంఈలు స్థాపిస్తున్న డ్వాక్రా మహిళలకు బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలి. అరకు కాఫీని కూడా ప్రమోట్ చేసేలా కార్యక్రమాలు చేపట్టాలి. టీస్టాల్ చైన్స్ ఏర్పాటుకు సహకారం అందిస్తాం. ఉత్పత్తుల మార్కెటింగ్, బ్రాండ్ ప్రమోషన్, క్వాలిటీ, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్‌పై లబ్ధిదారులు దృష్టి పెట్టాలి. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'దేవగుడి' సినిమాను ప్రేక్షకులతో కలిసి వీక్షించిన హీరోయిన్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శుక్రవారం "దేవగుడి" సినిమా విడుదల సందర్భంగా తిరుపతిలోని గ్రూప్ థియేటర్ సముదాయం లోని మినీ ప్రతాప్ థియేటర్లో హీరోయిన్ అను శ్రీ ప్రేక్షకులతో కలిసి సినిమా వీక్షించారు. ఈ చిత్రం హీరో అభినవ శౌర్య నటించిన ప్రత్యేక ప్రతిక్షణాలతో ఆసక్తి రేకెత్తించింది. చిత్రాన్ని ఉద్దేశించి హీరోయిన్ అను శ్రీ మాట్లాడుతూ సినిమా విడుదల ముందు తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించు కొని,ఆయన పాదాల చెంత ఈ చిత్రాన్ని చూడటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ తనను ఆప్యాయంగా చూసుకున్నారని, సినిమా టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.థియేటర్ హౌస్ ఫుల్ కావడం సంతోషంగా ఉందని, సినిమా మరింత హిట్ కావాలని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు, ప్రేక్షకుల దీవెనలు కావాలని కోరారు.



## క్రెడిట్ యాక్సిస్ బ్యాంక్ సర్వీస్ సేవలు స్ఫూర్తిదాయకం

**గూడూరు, మేజర్‌న్యూస్:** క్రెడిట్ బ్యాంక్ సర్వీసెస్ సేవలు స్ఫూర్తిదాయకమని తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. శనివారం చెన్నూరు గిరిజన కాలనీ, బీసీ కాలనీల అంగ న్వాడీ కేంద్రంలో క్రెడిట్ యాక్సిస్ బ్యాంక్ దాతృత్వంతో విద్యార్థులకు కుర్చీలు, దుప్పట్లను అందించారు. శ్రావణి రెడ్డి మాట్లాడుతూ క్రెడిట్ యాక్సిస్ బ్యాంక్ సేవ చేసేందుకు ముందుకు వచ్చి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల అవసరాలను గుర్తించి కుర్చీలు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఓ మెహబూబీ, బ్యాంక్ డిఎం జగదీష్, కందుకూరి మౌనిక కందుకూరి కొండమ్మ, సూపర్వైజర్ శివ జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు కళ్యాణి ఆర్ కళ్యాణి జయలక్ష్మి పాల్గొన్నారు.



## శంకర గిరిజన కాలనీలో బాలికాదినోత్సవం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధి కేంద్రం చిల్లకూరు శంకర గిరిజన కాలనీలో బాలికాదినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుకమ్మ మాట్లాడుతూ యుక్త వయసు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి వివరించారు. బాలికావిద్య, ప్రాముఖ్యత, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, వివరించారు. ప్రతి ఒక్క తల్లి ఆడబిడ్డ పుట్టిన తర్వాత ఒక మొక్క నాటాలని చెప్పారు. అనంతరం పిల్లల చేత బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌ను చేయాలని ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చైతన్య, సూపర్ వైజర్ పద్మ, అంగన్‌వాడి కార్యకర్త సుజాత, ఆయ సుబ్బమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



## పింఛన్ పంపిణీ చేసిన జనసేన పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి

**రేణిగుంట మేజర్‌న్యూస్:** ఒకరోజు ముందే పింఛన్ కార్యక్రమాన్ని అందించిన కార్యక్రమంలో పాల్గొన్న రేణిగుంట జనసేన పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి. శనివారం రేణిగుంట పట్టణంలోని లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్ ను గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. మాట్లాడుతూ భాగ్యలక్ష్మి ఎన్నడూ లేని విధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తేదీ అవ్వకముందే రాష్ట్ర ప్రజల సమస్యలను గుర్తుంచుకొని పింఛన్ను పంపిణీ చేయడం ప్రతి ఒక్క పేద వారి అవసరం తీర్చడం కోసం ఈ గొప్ప కార్యక్రమం అని తెలిపారు.



## ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న వీఆర్వో వెంకటేశ్వర్లు రాజు

**డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్ రాజు**

**ఓజిలి, మేజర్ న్యూస్:** ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పక ఉంటుందని ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వ సాధారణమని,



శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన్ రాజు అన్నారు. ఓజిలి విఆర్వోగా విధులు నిర్వహిస్తున్న కొండూరు వెంకటేశ్వర్లురాజు పదవి విరమణ కార్యక్రమం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓజిలి గ్రామ రెవెన్యూ అధికారి విఆర్వో గా కొండూరు వెంకటేశ్వర్లు రాజుగా విధులు నిర్వహిస్తూ శనివారం పదవీవిరమణ చేశారు. మండల కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓజిలి డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన్ రాజు, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్‌భాషా, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగ విరమణ పొందడంతో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. కొండూరు వెంకటేశ్వర్లు రాజును ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ విధినిర్వహణలో విఆర్వో కొండూరు వెంకటేశ్వర్లు రాజు చేసిన సేవలను కొనియాడారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు తమ ఉద్యోగ కాల పరిమితి వరకు ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ పొందాల్సిందేనన్నారు. విఆర్వో కొండూరు వెంకటేశ్వర్లు రాజుతన పదవీ కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, పెండింగ్‌లో ఉన్న ఎన్నో భూ సమస్యలను పరిష్కరించారని కొనియాడారు. ముఖ్యంగా విపత్తు సమయాల్లో మరియు ఎన్నికల విధుల్లో ఆయన ప్రదర్శించిన అంకితభావం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు సీనియర్ల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆదర్శంగా నిలబడాలని అని అన్నారు. వారి శేష జీవితం సంపూర్ణమైన ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు.ప్రజాసేవకు తమ సమయం, శక్తిని అంకితం చేసి విశిష్ట సేవలందించినందుకు అభినందించారు. అందరూ ఒకే కుటుంబ సభ్యులమని, విధి నిర్వహణలో చూపిన చిత్తశుద్ధి, అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలతో ఇప్పటివరకు 24 గంటలూ బిజీగా గడిపిన వారికి పదవీ విరమణ అనంతరం ఒక్కసారిగా ఖాళీ సమయం రావడం కష్టంగా అనిపిస్తుందని, అందువల్ల ఆధ్యాత్మికత వైపు మళ్లడమో లేదా ఏదైనా మంచి వ్యాపకం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో సేవలందించిన విఆర్వో కొండూరు వెంకటేశ్వర్లు రాజు గ్రామంలోని భూ సమస్యల పరిష్కారంలోనూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ కీలక పాత్ర పోషించారని తోటి ఉద్యోగులు కొనియాడారు. ప్రజలతో ఎప్పుడూ స్నేహపూర్వకంగా ఉంటూ, తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని రెవెన్యూ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండూరు దామోదర్ రాజు, వీఆర్వోలు కస్తూరయ్య, మస్తానయ్య, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ చే దుప్పట్లు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు తూర్పు వీధిలోని సరస్వతి శిశు మందిరం స్కూల్ నందు 40 మంది గిరిజనులకు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యం లో చలికాలం దృష్టిలో పెట్టుకొని మహాలక్ష్మి జువెలరీ అధినేత రోటేరియన్ ఎస్ ఎల్ ఎన్ బాబు దాతృత్వంతో 40 మంది పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రామ్మోహన్రావు, వాసు గౌడు, బొమ్మిడి శ్రీనివాసులు, నాశిన నాగులు,సేగు శ్రీనివాసులు, సనత్ కుమార్ రెడ్డి, ధనంజయ రెడ్డి, సిద్ధారెడ్డి, హరినాద్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** విద్యార్థులు అకడమిక్ విద్యతో పాటు క్రీడలోనూ రాణించాల్సిన అవసరం ఉందని టీటీడీ విజిలెన్స్ వింగ్ ఆఫీసర్ ఎస్టీవీ రామ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సంస్కృత వర్సిటీలో సౌత్‌అన్ సాంస్క్రిట్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడాలు ఎంతో ప్రధానమని, ఉపాధి ఉద్యోగావకాశాలల్లో క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉందన్నారు. తాను టెన్నీస్ క్రీడాకారుడిగా రాణించి పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నానన్నారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులలోని క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహిం చేందుకు వర్సిటీ స్పోట్స్ మీట్ను నిర్వహిస్తోందన్నారు. శనివారం నుంచి వచ్చేనెల 3వ తేదీవరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో సుమారు 13 వర్సిటీల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్డినేటర్ వి సేతురామ్, ఇంచార్జి రిజిస్ట్రార్ రజనీకాంత్ శుక్లా, ప్రొఫెసర్ రాధా గోవింద త్రిపాఠి, డీన్ సత్యనారాయణ, డాక్టర్ గిరికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఒక్క రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ

**రేణిగుంట మేజర్ న్యూస్:** ఆదివారం సెలవు కావడంతో పెన్షన్ల పంపిణీ పండుగ ఒక రోజు ముందే ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా శనివారం రేణిగుంట లోని బజార్ వీధి లో ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేపట్టిన టీడీపీ క్లస్టర్ ఇంచార్జి డీపీ పుష్పనాదం, నాయకులు. టీడీపీ నాయకులు లబ్ధిదారు లను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజలు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు నవాబ్ యువ నాయకులు విద్యాసాగర్, అఫ్రోజ్, ఏలూమలై రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేపట్టిన కూరపాటి

సత్యవేడు మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పెంచిన కార్యక్రమంలోవేలూరు గ్రామ పంచాయతీకి విచ్చేసిన సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. ఫిబ్రవరి 1వ తేదీన ఆదివారం కావడంతో ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిన కూటమి ప్రభుత్వం.లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి కూరపాటి శంకర్ రెడ్డితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## మత్స్యకారుల సహకార సంఘ సమావేశం

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలో మత్స్యకారుల సర్వసభ్య సమావేశం శనివారం శ్రీ వెంకటేశ్వర మత్స్యకారుల సహకార సంఘ అధ్యక్షులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మాకు అందిస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో మాకు అందడం లేదని, మత్స్యశాఖ అధికారులు మాకు ఐడి కార్డులు, జాబ్ కార్డులు ఇవ్వలేదని, మేము చేపల వదులుతున్న చెరువుల నందు ముళ్ళ కంపలు తొలగించలేదని కూటమి ప్రభుత్వం మా మత్స్యకారుల కు అనేక సంక్షేమ పథకాలను ఇస్తుంటే ఆ సంక్షేమ ఫలాలు మా వరకు పూర్తిగా చేరలేదని అధికారులు మా మీద దృష్టి పెట్టి మాకు అందాల్సిన పథకాలను అందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కామేశ్వర, కార్యదర్శి రఘుబాబు,ప్రకాష్, మునస్వామి, శివకుమార్, నారాయణ స్వామి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన పుస్తక ప్రదర్శన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** భారతీయ విద్యాభవన్ తిరుపతి కేంద్రం ఆధ్వర్యంలో నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో శనివారం 18వ గొప్ప పుస్తక ప్రదర్శన ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పుస్తక ప్రదర్శన కన్వీనర్, భారతీయ విద్యా భవన్ గౌరవ సంచాలకులు, కోశాధికారి డాక్టర్ నడింపల్లి సత్యనారాయణ రాజు ముఖ్య అతిథిగా హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారతీయ విద్యాభవన్ స్వాతంత్ర్య సమర యోధులఆలోచనలనుండి ఆవిర్భవించినదన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను భావి తరాలకు అందించడం కోసమే భారతీయ విద్యాభవన్ స్థాపించినట్లు తెలిపారు. ముంబాయి భారతీయ విద్యాభవన్ బుక్ యూనివర్సిటీ పేరుతో వివిధ పుస్తక ప్రచురణలను, భవన్స్ జర్నల్‌ను అందిస్తున్నదని, పుస్తక పఠనం వల్ల మానసిక వికాసం కలగగలదని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తిరుపతి పద్మావతి మహిళా వైద్య కళాశాల డీన్ డా.అల్లాడి మోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం కృతిమ మేధ రాజ్యమేలుతున్నదని ఇలాంటి సాంకేతికత ఎన్ని ఉన్నా పుస్తక పఠనం వల్ల కలిగే మానసికానందం గొప్ప అనుభూతిని కలిగిస్తుందని, మేథోవికాసం కలగ గలదని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ మాజీ కేంద్ర విజిలెన్స్ కమీషనర్ కె.వి చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవరచుకోవాలని, పుస్తకాలను చదివి అర్థం చేసుకొని వాటిని జీవితంలో ఆచరించాలని అప్పుడే ఉన్నత స్థాయికి ఎదగగలరని తెలియజేశారు. విశిష్ట అతిథి పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల అనేక విషయాలు అవగతం అవుతుందని,ఏకాగ్రత పెరగగలదని తెలియజేశారు. అనంతరం అతిథులను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ పుస్తక ప్రదర్శనలో 95 బుక్ స్టాల్స్ ను ఏర్పాటు చేయడమైనదని, ఇందులో అనేక ఆధ్యాత్మిక, విద్య, వైద్య, వైజ్ఞానిక, చారిత్రక, సాహిత్యానికి సంబంధించిన అనేక పుస్తకాలు లభ్యమవుతాయని పురప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, సాహిత్యాభిలాషులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## వైభవంగా నగర సంకీర్తన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** భజన మండలి కళాకారుల ఆధ్వర్యంలో వైభవంగా నగర సంకీర్తనను నిర్వహించారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి పుణ్యక్షేత్రంలో అడుగున భక్తి భావం పెంపొందించాలన్న సంకల్పంతో ప్రతి శనివారం నగర సంకీర్తన చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం వేకువజామున వందమంది భజన మండలి కళాకారులు సాంప్రదాయ వస్త్రాలతో నుదుటిన గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం వద్దకు చేరుకుని మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ తిరు వీధులలో నగర సంకీర్తన చేస్తు నగరంలో చేపట్టిన గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. నగరసంకీర్తన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగరాజు వాసుదేవరెడ్డి, పద్మనాభం, నరసింహా రెడ్డి, ధనంజయ రెడ్డి, లోక, ప్రభాకర్ నాయుడు, మిట్టపల్లి బ్రహ్మానందం, మురళి, టి.సుబ్రహ్మణ్యం, మధు కన్నప్ప గారి కేశవులు, పొన్నాల జేజి రెడ్డి, పద్మావతి, శ్రావణి, ఉష, సిద్ధమ్మ, అరుణ, జయమ్మ, పార్వతి, మునేంద్ర, కల్పన, భక్తులు పాల్గొన్నారు.




## విద్యావ్యవస్థలో నూతన ఒరవడి రూపొందించడంలో విజయం ఎల్లప్పుడూ ముందుంటుంది

### ఎస్వియు డీన్ చంద్రాయుడు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** నూతన అధ్యాయాలను రూపొందించడంలో విజయం ఎల్లప్పుడూ ముందుంటుందని, విజయం విద్యా సంస్థలు చిన్నస్థాయి నుండి నేడు స్వయంప్రతి పత్తి హోదా స్థాయికి చేరుకోవడం ఆనంద దాయకమని, విద్యార్థులు మార్కులతో పాటు నైపుణ్యం కూడ పెంచుకోవాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు కళాశాల అభివృద్ధి మండలి డీన్ ప్రొఫెసర్ ఎన్.చంద్రాయుడులు అధికారికంగా విడుదల చేశారు. చిత్తూరులోని విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, సంస్థకు స్వయం ప్రతిపత్తి హోదా లభించిన తర్వాత, మొదటి సంవత్సరం యుజి డిగ్రీ– మొదటి సెమిస్టర్ ఫలితాలను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు కళాశాల అభివృద్ధి మండలి డీన్ ప్రొఫెసర్ ఎన్. చంద్రాయుడు విజయం విద్యాసంస్థల పురోగతిప్పుని అభినందించారు. విజయం విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎం.తేజోమూర్తి తన ప్రసంగంలో స్వయంప్రతిపత్తి సాధించడం ద్వారా కళాశాలకు విద్యాపరమైన మార్పులు, వినూత్న పాఠ్యాంశాల రూపకల్పన, పారదర్శక మూల్యాంకనం సకాలంలో ఫలితాలను ప్రకటించడానికి వీలు కల్పిస్తుందని, తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో నిర్దిష్ట ప్రణాళికలు నిర్మించుకుంటారని తెలిపారు. గ్రూపుల వారీగా ఉత్తమ మార్కులు కనబరిచిన విద్యార్థుల వివరాలు వారు సాధించిన మార్కులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎం. శైలజ మూర్తి, పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. సురేంద్ర బాబు నాయుడు, పరిపాలనా అధికారి జి మోహన్ నాయుడు, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.





## కుష్టి వ్యాధికి చెక్... అపోహలకు బ్రేక్

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** కుష్టి వ్యాధిపై ప్రజలంతా భయం, అపోహలు వీడి పూర్తి స్థాయి





అవగాహన కలిగి ఉండాలని రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్‌లు పిలుపునిచ్చారు. స్పర్శ కార్యక్రమంలో భాగంగా కుష్టి వ్యాధిపై నిర్మూలన పై రొంపిచెర్ల మండలంలోని బోడిపాటివారి పల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు కుష్టి వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్సపై విస్తృతంగా వివరించారు. చర్మంపై నొప్పి లేకుండా స్పర్శకు స్పందించని రాగి రంగు మచ్చలు, చేతులు, చెవులు, ముఖంపై బుడిపెలు కనిపిస్తే అవి కుష్టి వ్యాధి లక్షణాలై ఉండవచ్చని అన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. కుష్టి వ్యాధిపై అపోహలు నమ్మాల్సిన అవసరం లేదని, బహుళ ఔషధ చికిత్స (ఎమ్‌డీటీ) ద్వారా ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కుష్టి వ్యాధికి సంబంధించిన మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. స్పర్శ కార్యక్రమంలో భాగంగా జనవరి 3వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఇంటింటా సర్వే నిర్వహించి కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తక్షణ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ అమ్మణ్ణి, ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ పంకజమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించే ఉద్దేశ్యంతో పీ4 అమలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ప్రాధాన్యతా పథకం అయిన " పీ4" బంగారు కుటుంబాలు–మార్గదర్శులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు కుప్పంలో సమావేశమయ్యారు. మెఘా ఇంజనీరింగ్, అదానీ ఫౌండేషన్, టీవీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు కుప్పం అసెంబ్లీ నియోజకవర్గంలోని మూడు మండలాలను దత్తత తీసుకున్నాయి. ఈ సమావేశంలో ఆయా కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మెఘా ఇంజనీరింగ్ కంపెనీ రామకుప్పం మండలంలో ఇప్పటి వరకూ 100 కుటుంబాలకు జీవనోపాధి చూపించింది. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి వారికి మెఘా ఇంజనీరింగ్ సంస్థలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని ఎంఈఐఎల్ ప్రతినిధి వివరించారు. ఇప్పటి వరకూ 30 కుటుంబాలను గుర్తించి వారికి చేయూత ఇచ్చామని, తమ ప్లాంట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని టీవీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి తెలిపారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించే ఉద్దేశ్యంతో పీ4 అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. అదే విధంగా కుప్పంలో ఏర్పాటు కాబోయే పరిశ్రమలతో 40 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు.



## మా అధినేతపై అవాకులు చవాకులు పేలితే ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అవాకులు చవాకులు పేలితే తీవ్ర పరిణామాలు తప్పవని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హెచ్చరించారు. గుంటూరులో వైసీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి పై వాడిన భాషను ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతల వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు వినియోగించే నెయ్యిలో కల్తీ చేసి ఆలయ పవిత్రతను దెబ్బతీసిన వైసీపీ నేతలే, ఇప్పుడు ప్రజల దృష్టిని మళ్లించేందుకు ముఖ్యమంత్రిని దుర్భాషలాడుతున్నారని ఆరోపించారు. తిరుమల పవిత్రతను అపవిత్రం చేసిన అంశంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొని ఉందని, ఆ వాస్తవం నుంచి తప్పించుకునేందుకే వైసీపీ నేతలు సీఎం నారా చంద్రబాబు నాయుడి పై అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు మాటలు హద్దులలో ఉండాలన్నారు. భాషను అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు 11వ తేదీన జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైతే కల్తీనెయ్యిపై చర్చిస్తామన్నారు. అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేక బయటచేరి సీఎం పై అవాకులు చవాకులు పేలితే ఊరుకొనేది లేదని అన్నారు.



## చేసింది పాపపు పనులు... చెప్పేది పరిశుద్ధ మాటలు

**శ్రీ వెంకటేశ్వర స్వామి కోర్టులో వైసిపి నేతలకు శిక్ష తప్పదు**

**తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు**

**తిరుపతి,రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుమల కొండపై కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని హిందువులు ప్రత్యక్ష దైవంగా భావిస్తారని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు అన్నారు. స్వామి నమ్మిన వారిని రక్షిస్తాడని భక్తితో పూజిస్తారని కొండపైన చిన్న తప్పు చేయడానికి కూడా భక్తులు ఎవరు సాహసించారన్నారు. అయితే ఐదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వర స్వామి వద్ద క్షమించరాని పాపాలను చేసిందని విమర్శించారు. పిలిస్తే పలికే దైవమైన స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూలను అసలు నెయ్యే కానీ రసాయనాలతో తయారుచేసిన నెయ్యితో లడ్డూలను స్వామివారికి నివేదించడం, భక్తులకు పంచడం తిరుమల చరిత్రలోని క్షమించరాని అత్యంత ఘోరమైన పాపమన్నారు. ఇందుకోసం కోట్లను కూడబెట్టుకోవడానికి దుర్మార్గపు చర్యలకు అప్పటి టీటీడీ ఛైర్మన్లు కొందరు సిబ్బంది బరితెగించారని మండిపడ్డారు. ఇప్పుడు తాము ఉత్తములని, పరిశుద్ధులని, పవిత్రులమని, అమాయకులమని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ శ్రీవారి భక్తులను, ప్రజలను నమ్మించడానికి నాటకాలు ఆడుతున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో నియమించబడ్డ సిట్ తన చార్జి షీట్లో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని లడ్డూల తయారీకి వినియోగించారని స్పష్టంగా పేర్కొందని కల్తీ నెయ్యిలతోనే దాదాపు 20 కోట్ల లడ్డూలను తయారు చేశారని అయితే ఈ నెయ్యిలో అవు కొవ్వు లేదని తాము ఎలాంటి పాపం చేయలేదని వైసిపి నేతలు చెప్పడం వారి బరితెగింపునకు అబద్ధాల మాటలకు పరాకాష్ట అన్నారు. అసలు నెయ్యి స్థానంలో రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని వినియోగించడమే అత్యంత దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా అవుతున్నా అప్పటి, ప్రస్తుత టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్ తో పాటుగా ఆనాటి అదనపు ఈవో ధర్మారెడ్డి, అప్పటి ఎఫ్ ఏ అండ్ సి ఓ బాలాజీ లపై క్రమశిక్షణ చర్యలకు సిట్ ఆదేశించడం ఆహ్వానించ దగ్గ పరిణామమని కల్తీ నెయ్యి వ్యవహారం తమకు తెలిసినా తిరుమల పవిత్రతకు భంగం కలుగుతుందని గుర్తించినా అడ్డుకోలేకపోవడం క్షమించరాని నేరమన్నారు. ఈ విషయంలో సిట్ నివేదిక అందించే వరకు వీరు ఇప్పటివరకు నోరు మెదపకపోవడం గమనిస్తే అవినీతిలో వీరు కూడా భాగస్వాములు అయ్యారా అనే అనుమానాలు కలుగుతున్నాయని తెలిపారు. తక్షణం వీరిపై కూడా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బదిలీలతో చేతులు దులుపుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటానికి బదులు కేవలం తమ స్వార్థ ఆర్థిక ప్రయోజనాల కోసం తిరుమలకు టన్నుల కల్తీ నెయ్యి వస్తున్నా ఎందుకు అరికట్ట లేకపోయారని, ఆ సమయంలో శ్రీవారి లడ్డూలను, ప్రసాదాలను ఒక్క రోజైనా ఈ ఇద్దరు మాజీ ఛైర్మన్లు తిన్న దాఖలాలు ఉన్నాయా అన్నారు.



టీటీడీ ఛైర్మన్గా తాము ఉన్న సమయంలో తమ బ్యాంకు ఖాతాల వివరాలను బయటపెట్టే దమ్ము వీరికి ఉందా అని సవాల్ విసిరారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటు అయినా సిట్ కూడా తన దర్యాప్తులో కొల్లగొట్టిన 250 కోట్ల రూపాయలు ఎవరి ఖాతాలకు చేరాయి అనే విషయం బయట పెట్టాల్సి ఉందన్నారు. క్రూరమైన మనస్తత్వంతో కుంభకోణానికి కారకులైన అసలు దోషులు తప్పించుకోకుండా శిక్షపడేలా చూడాలి లేకుంటే వీరి చేసిన పాపాలు సమాజం ముందు ఉత్తమ పనులుగా వీరు నిర్దోషులుగా తిరిగే అవకాశం ఇచ్చినట్లు అవుతుందని తక్షణం కల్తీ నెయ్యి కుంభకోణంలో పక్కదారి పట్టిన ఒక్క రూపాయి అయినా ఎవరి ఖాతాలోకి చేరాయో వారి పేర్లతో సహా బయట పెట్టడానికి దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులకు కఠిన శిక్షలు విధించడంతోపాటు వారు కొల్లగొట్టిన సొమ్మంతా రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉద్యోగ బాధ్యతలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చిన గురుస్వామి రెడ్డి

**తిరుపతి, రూరల్ మేజర్‌న్యూస్:** విద్యాశాఖలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్‌గా గురు స్వామి రెడ్డి ఉద్యోగ బాధ్యతలకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చేవారని జిల్లా విద్యాశాఖ అధికారి కెవియన్ కుమార్ అన్నారు.పగడాల గురుస్వామి రెడ్డి పదవి విరమణ కార్యక్రమాన్ని శనివారం మల్లం గుంట సమీపంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గురు స్వామి రెడ్డి పరీక్షల విభాగానికి వన్నె తెచ్చారని కొనియాడారు. ప్రభుత్వం నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఎంతో ప్రణాళికాబద్ధంగా పనిచేసేవారని,సిబ్బందిని కూడా సమన్వయం చేసుకోవడంలో ఎంతో శ్రద్ధ చూపేవారని పేర్కొన్నారు. రిటైర్డ్ డిఇఓ శేఖర్ మాట్లాడుతూ పరీక్షల విభాగం విద్యాశాఖలోని క్లిష్టమైన విభాగమని, అలాంటి దాన్ని చిన్న రిమార్కు లేకుండా కూడా గురుస్వామి రెడ్డి నిర్వహించారని ప్రశంసించారు.పని ఒత్తిడి ఎంత ఉండినా కూడా చిరునవ్వుతో పనిని పూర్తి చేసేవారన్నారు.కిందిస్థాయి సిబ్బంది కూడా గురుస్వామి రెడ్డి దగ్గర పని చేయటానికి ఎంతో ఉత్సాహం కనబరిచే వారిని తెలిపారు.పదవీ విరమణ అనంతరం శేష జీవితం ఎంతో ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంతో క్లిష్టతరమైన పరీక్షల విభాగంలో 30 సంవత్సరాల ఐదు నెలల 11 రోజులు చిన్న పాటి రిమార్క్ కూడా లేకుండా పనిచేయటం అన్నది ఎంతో గొప్ప విషయమని వివరించారు.సుదీర్ఘకాలం విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న గురుస్వామి రెడ్డిని గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు.పలు సవాళ్లను ఎదుర్కొని పరీక్షలను నిర్వహించడం లో ఎంతో సమన్వయంతో సహనంతో పనిచేయటం గురుస్వామి రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. పదవీ విరమణ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో పలు ప్రదేశాల నుంచి రావటాన్ని బట్టి చూస్తే ఆయనకు ఉన్న మంచి పేరును ఊహించవచ్చునన్నారు. తెలంగాణ పరీక్షల విభాగంలోని అధికారి గంగిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేసిన సమయంలో గురుస్వామి రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు.ఈ క్రమంలోనే పలువురు గురుస్వామి రెడ్డి యొక్క సాన్నిహిత్యాన్ని, అనుబంధాన్ని, వ్యక్తిత్వాన్ని గురించి వివరించారు. సత్య వేదు రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ స్వామి గురుస్వామి రెడ్డి ని గురించి చెప్పిన కవిత అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నది. పదవీ విరమణ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి గురుస్వామి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు ఆయనను పలువురు ఘనంగా దుశ్శాలువలు కప్పి మేమెంటోలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని విద్యాశాఖ ప్రభుత్వ పరీక్షల విభాగంలో పనిచేస్తున్న పలువురుతో పాటు తిరుపతి జిల్లా విద్యాశాఖలో ఉన్న అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

